
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 13611201000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.




## మీ చేతిలో ఉన్న ఫోనే మీ ఆయుధం..

● వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి





**విశాఖపట్నం,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** ఏపీ సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా విశాఖ ఆనందపురంలో వైసీపీ సోషల్ మీడియా విభాగంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియా వింగ్ కు మీ జగనన్న ఎప్పుడూ అండగా ఉంటాడు అని స్పష్టం చేశారు. అనంతరం, తన నుదుటిపై గాయాన్ని చూపిస్తూ, ఈ దెబ్బ ఇక్కడి తగిలింది అంటే... ఇక్కడా (కంటికి) తగల్లేదు, ఇక్కడా (కణతకు) తగల్లేదు అంటే ఆ దేవుడు మనతో ఇంకా పెద్ద స్క్రిప్టునే రాయించే పనిలో ఉన్నాడు అని అర్థం అని వివరించారు. కాబట్టి, భయపడాల్సిన పనిలేదని, ఏపీలో 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాల్లో గెలిచేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని సీఎం జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఒక్క సీటు కూడా ఎక్కడా తగ్గేందుకే వీల్లేదని అన్నారు. మీ చేతిలో ఉన్న ఫోనే మీ ఆయుధం అని, పార్టీ విజయం కోసం కృషి చేయాలని వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మనం ఇవాళ చంద్రబాబు, దత్తపుత్రుడి కుట్రలపై యుద్ధం చేస్తున్నాం... వందమంది చంద్రబాబులు వచ్చినా, వందమంది దత్తపుత్రులు వచ్చినా, వంద ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5లు వచ్చినా, జాతీయ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వారికి మద్దతు పలికినా ఈ జగన్ భయపడడు అంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. పైన ఆ దేవుడు, కింద మీరంతా ఈ జగనన్నకు అండగా ఉన్నారు అని పేర్కొన్నారు.

## మళ్లీ తీహార్ జైలుకు ఎమ్మెల్సీ కవిత



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** ఢిల్లీ మద్యం కేసులో ఎంఎల్ సి కవిత జ్యుడీషియల్ కస్ట డీ పొడిగించారు. కవిత జ్యుడీషియల్ కస్టడీ మరో 14 రోజుల పాటు పొడిగించారు. మే 7 వరకు కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగిం చింది. ఇదే ఢిల్లీ మద్యం కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ కూడా మే 7వరకు పొడిగించింది. ఇడి కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ రెవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఇడి తరపున న్యాయవాది జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఇడి తరుపు న్యాయవాది జోయబ్ పేర్కొన్నారు. కవిత అరెస్టు చట్టబద్ధంగానే జరిగిందని ఇడి తరుపు న్యాయవాది వివరించారు. సెక్షన్ 19 అనుగుణంగానే కవిత అరెస్టు జరిగిందని వెల్లడించారు. ఏప్రిల్ 11న కవితను సిబిఐ తీహార్ జైలు నుంచి అరెస్ట్ చేసింది. కోర్టు అనుమతితో మూడు రోజుల కస్టడీ తీసు కుని విచారించింది. ఆతర్వా త కోర్టులో ప్రవేశపెట్టగా.. తొమ్మిది రోజుల పాటు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది.దీంతో ఆమెను మళ్లీ తీహార్ జైలుకు తరలిం చారు...

## జగన్ రెడ్డి బలుపు అణిచేందుకు ప్రజలు సిద్ధమైపోయారు

● గంజాయి, డ్రగ్స్ జగన్ రెడ్డి బ్రాండ్.. ఐటీ, డీఎస్సీ, ఏపీపీఎస్సీ ఉద్యోగాలు నా బ్రాండ్ ● రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టాలనే లక్ష్యంతోనే కూటమిగా వస్తున్నాం ● మద్య నిషేధం పేరుతో ఓట్లేయించుకుని మద్యం వ్యాపారం మొదలు పెట్టాడు ● 19 రోజులు కూటమి కోసం పని చేయండి.. మీ భవిష్యత్తుకు నాదీ గ్యారంటీ ● 9 గ్యారెంటీలతో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించా ● వంశధార నుండి పెన్నా వరకు అనుసంధానించి ప్రతి ఎకరాకు నీరిస్తా ● బిర్యానీ.. క్వార్టర్ బాటిల్.. నోటు ఇచ్చినా జగన్ సభలకు జనం లేరు ● బుల్లెట్ కూన దెబ్బకు స్లీపింగ్ సీతారాం పని అయిపోయింది ● ఆముదాలవలస బుల్లెట్ కూన రవిని, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ రాముని మరోసారి గెలిపించుకోండి ● ఆముదాలవలస ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు



**ఆముదాలవలస,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** కనుచూపు మేరలో కిక్కిరిసిన జనాన్ని చూస్తుంటే రేపు ఎన్నికల్లో తమ్మినేనికి చూపించబోయే సినిమా ఇక్కడే కనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాగళానికి ఆముదాలవలస కదిలొచ్చింది. యుద్ధానికి సిద్ధమా అని అడుగుతున్నా. ఇక్కడి డమ్మాబుష్ నేత పని అయిపోయింది. ఈ తమ్మినేని ఎన్ని డ్రామాలాడుతాడో ఆడనీ. ఇంకా 19 రోజులే. మనం కొట్టే దెబ్బకు, ప్రజా తీర్పుకు ఒడిశాకు పారిపోవడం తథ్యం. ఎక్కడకు పోయినా పట్టుకొస్తా. చేసిన పాపాలు, తప్పులకు ప్రజా కోర్టులో శిక్షించడం తథ్యం. ఇలాంటి వ్యక్తి స్పీకర్‌గా ఉండే అర్హత ఉందా? ముఖ్యమంత్రి చెప్పే పనులకు గంగిరెద్దులా తలూపడం తప్ప చేసిందేమైనా ఉందా? సైకో మాటలకు తలూపి స్పీకర్ స్థానాన్ని అప్రతిష్టపాలు చేశాడు. తమ్మినేని నియోజకవర్గం మొత్తాన్ని ఊడ్చేశాడు. ఏ పని చేయాలన్నా వారి ఇంట్లో వారికి బంగారు కానుకలు సమర్పించాల్సిందే. నాగావళి, వంశధార నదుల్లోని ఇసుక మొత్తం ఊడ్చేస్తున్నాడు. ఇక్కడి వారికి ఇసుక దొరకదు. కానీ కావాల్సినంత విశాఖకు తరలిస్తున్నాడు. ఉద్యోగుల బదిలీలకు రేట్ ఫిక్స్ చేశాడు. చెప్పేవన్నీ నీతులు.. చేసేవన్నీ బూతులు. ఇలాంటి దుర్మార్గ, నీచ నాయకుడిని ఎప్పుడూ చూడలేదు. రాష్ట్రంలో 40 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నాను. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 15 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. కానీ, ఇలాంటి పనికిమాలిన దద్దమ్మ ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు. అవినీతి తప్ప అభివృద్ధి చేతకాని పాలన ఇప్పుడే చూశాను. ఆముదాలవలస బుల్లెట్ మన కూన రవికుమార్. అతనికి ప్రజల్లో ఉన్న స్పందన ఇక్కడకు వచ్చిన జనాన్ని చూస్తేనే అర్థమైపోయింది. ప్రజలు ఎంత కసిగా ఉన్నారంటే.. ఎప్పుడు ఎన్నికలొస్తాయా.. కసి తీర్చుకుందామా అని ఎదురు చూస్తున్నట్లుంది మిమ్మల్ని చూస్తుంటే. సైకో బస్సు వేసుకుని వస్తున్నాడు. ధైర్యం ఉంటే.. ఆముదాలవలసలో నాలా ఇలాంటి ఒక సభ పెట్టు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు. అప్పుడు ఓట్లు అడుగు. బిర్యానీ పెట్టి, హాఫ్ బాటిల్ ఇచ్చి, రూ.500 ఇచ్చి జనాన్ని తెచ్చుకుంటే ఓట్లు పడవని తెలుసుకోవాలి. ఈ సైకో ఉత్తరాంధ్రకు ఏం చేశాడని ఇక్కడకు వస్తున్నాడో సమాధానం చెప్పాలి. ఒక్క ఎకరాకు నీరిచ్చాడా? ఒక్క గ్రామానికి తాగునీరిచ్చాడా? మహేంద్రతనయ ఆఫ్ షోర్ ప్రాజెక్టుకు రూ.550 కోట్లు ఇచ్చి సగానికి పైగా పనులు పూర్తి చేస్తే.. జగన్ రెడ్డి రూపాయి ఖర్చు చేయకుండా ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లు తయారు చేశాడు. టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే వంశధార నాగావళి అనుసంధానం పూర్తయ్యేది. ఆముదాలవలసలో ప్రతి ఎకరానికి నీరిచ్చే అవకాశం ఉండేది. గతంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై రూ.2000 కోట్లకు పైగా ఖర్చు చేశాను. మిస్టర్ జగన్ రెడ్డీ.. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులపై ఎంత ఖర్చు చేశావో సమాధానం చెప్పు. ఒక్క రోడ్డేశావా? ఒక్క పరిశ్రమ తెచ్చావా? ఒక్క కాలేజీ పెట్టావా? బటన్ నొక్కి రూ.10 ఇచ్చి రూ.100 నొక్కేస్తున్న దొంగ, గజదొంగ ఈ జగన్ రెడ్డి. జగన్ రెడ్డి అరాచకం ఏ స్థాయిలో ఉందంటే గుంటూరుకు చెందిన కోవూరు లక్ష్మి అనే మహిళ మహిళలపై జరుగుతున్న అరాచకాలపై పోరాడింది. ప్రధాని, రాష్ట్రపతి, సుప్రీంకోర్టు జడ్జిని కలిసేందుకు ఢిల్లీ వెళ్లినా ఫలితం లేకపోవడంతో బొటనవేలు నరుక్కుని నిరసన తెలిపింది. నా బొటన వేలు పోయినా బాధపడలేదు. కానీ, నా ఆడబిడ్డలకు జరిగిన అన్యాయంపై ఇంకా ఆవేదన చెందుతోంది.

## పిఠాపురంలో జన గర్జన

● విజయోస్తు.. అంటూ దీవించిన పిఠాపురం ప్రజలు ● సమధికోత్సాహంతో వేలాదిగా తరలి వచ్చిన ప్రజానీకం ● జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు ● హారతులు, పూల వర్షంతో మురిసిన పిఠాపురం ● అంగరంగ వైభవంగా సాగిన పవన్ కళ్యాణ్ నామినేషన్ ఊరేగింపు



**పిఠాపురం,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** హనుమజ్జయంతి రోజున ఇష్ట దైవం ఆశీస్సులతో నామినేషన్ వేసేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులు కోలాహలం నడుమ ర్యాలీగా వెళ్లారు. పిఠాపురం ప్రజానీకం స్వచ్ఛందంగా ఆయన వెంట తరలిరాగా హనుమాన్ జెండా చేతబూని ఎన్నికల సంగ్రామానికి బయలు దేరారు. ఆ మహాద్భుత ఘట్టం మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో ఆవిష్కృతమైంది. పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వేలాదిగా ప్రజానీకం మద్దతుగా తరలివచ్చింది. ఎక్కడ చూసినా జనంతో కిక్కిరిసిన రహదారులు, పూల వర్షంతో తడిసి ముద్దయిన పురవీధులు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీలు, జనసేనతో పాటు జాతీయ జెండాలు, టీడీపీ, బీజేపీ జెండాల రెపరెపలు మంగళవారం పిఠాపురాన్ని ముంచెత్తాయి. పవన్ కళ్యాణ్ నామినేషన్ దాఖలు ఘట్టానికి మద్దతుగా తరలివచ్చి విజయోస్తు అంటూ ఆయన్ని ఆశీర్వదించారు.

**హారతి పట్టి, వీరతిలకం దిద్దిన వర్మ దంపతులు..** ఉదయం 9.30 గంటలకు చేబ్రోలులోని ఆయన నివాసంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీర మహిళలు గుమ్మడి కాయలతో హారతులు పట్టి దిష్టి తీయగా పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. నియోజకవర్గ పెద్దలు భారీ మెజారిటీతో మిమ్మల్ని గెలిపిస్తామంటూ ఈ సందర్భంగా ప్రతినబూనారు. అప్పటికే వేలాదిగా తరలివచ్చిన జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు జయజయధ్వానాల మధ్య గోకుల్ గ్రాండ్ హోటల్ కి చేరుకున్నారు. అక్కడ నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరిన పవన్ కళ్యాణ్ కి పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ వర్మ , ఆయన సతీమణి హారతులు పట్టి వీర తిలకం దిద్ది సాగనంపగా, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆశీర్వచనాలు స్వీకరించారు. వేద పండితులు దిగ్విజయోస్తు అంటూ దీవెనలు అందించారు. మణి చౌదరి క్రైస్తవ మత ప్రార్థనలు చేసి దీవెనలు ఇచ్చారు. అక్కడి నుంచి కిక్కిరిసిన జన సందోహం మధ్య ర్యాలీగా బయలుదేరి గొల్లప్రోలు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రచార రథం మీదకు ఎక్కి పవన్ కళ్యాణ్ ర్యాలీగా బయలుదేరగా స్థానిక మహిళలు దారి పొడుగునా హారతుల స్వాగతం పలికారు. ప్రతి హారతిని స్వీకరిస్తూ, ఆడపడుచులు, జనసైనికులకు కరచాలనాలు చేస్తూ ముందుకు సాగారు. ఆడపడుచులు హారతులతో వచ్చిన ప్రతి చోటా ఆగి హారతులు స్వీకరించి మరీ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.

**మండుటెండలోనూ దిక్కులు పిక్కటిల్లేలా..** గొల్లప్రోలు ఎమ్మార్వో ఆఫీస్, బస్టాండ్ సెంటర్, పిఠాపురం దూళ్ల సంత, చర్చ్ రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా పిఠాపురం ప్రజానీకం మొత్తం పవన్ కళ్యాణ్ నామినేషన్ కు కదలిరాగా, జనసేనాని కూడా అదే ఉత్సాహంతో సుమారు మూడు గంటలపాటు రోడ్ షోలో పాల్గొన్నారు. శ్రమ శక్తిని గౌరవిస్తూ ఎర్రటి తలపాగా ధరించి, కూటమి పక్షాలకు గౌరవం ఇస్తూ టీడీపీ, బీజేపీ కండువాలను మెడన ధరించి ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకున్నారు.


కార్నర్‌స్టోన్ ఒకేషనల్ జూనియర్ కాలేజ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
ఎల్.ఐ.సి. ఆఫీస్ బిల్డింగ్, పెట్రోల్ బంక్ ఎదురుగా, ఆటపాక - కైకలూరు
బాయ్స్ & గరల్స్ కు హాస్టల్ సౌకర్యం కలదు.
అడ్మిషన్లు జరుగుచున్నవి
100%ఉద్యోగ అవకాశాలు గల ఒకేషనల్ కోర్సులు
విద్యార్హత : 10th పాస్ లేదా ఇంటర్ ఫెయిల్ కోర్సు కాలవ్యవధి 2 సంవత్సరములు
మా విద్యార్థుల సాధించిన ఘనవిజయాలు..
2 MLT :
P. Sravanthi - 881
V. Santhosh - 859
P. Swaroopa - 835
2 MPHW :
G. Holy Rani - 932
G. Reshma - 931
B. Neelima - 921
Annapurna - 917
1 MLT :
P. Jyostna Nagadevi - 465
M. Anuswetha - 450
G. Swapna - 443
1 MPHW :
G. Neha - 449
B. Anjali Deepika - 418
Sk. Karishma - 413
V. Sukanya - 411
బి.బాలాజీ
M.Sc., Bio-Chemistry, DMPHA
టి.గంగారత్నం, GNM
కె.సత్యవేణి
M.Sc., Physics
ఎస్.మేరి, GNM
మేఘన
B.Sc., computer
ప్రిన్సిపాల్
బి.లక్ష్మీనారాయణ M.A., B.Ed.
సెల్ : 8106191051


## అన్ని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేపట్టండి

● ఉపాధి హామీ పనులను చేసిన కూలీలకు సకాలంలో సొమ్ము చెల్లించండి ● సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను త్వరిత గతిన నీటితో నింపండి ● సిఎస్ డా.కెఎస్.జవహర్ రెడ్డి

**విజయవాడ, ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహించేందుకు ప్రస్తుతం మంచి అనుకూల సమయమని కావున అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి పనులు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్రంలో తాగునీరు, ఉపాధి హామీ పనులు,నీటి సరఫరా,విద్యుత్ సరఫరా పరిస్థితులపై మంగళవారం విజయవాడ లోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోను పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టాలని అన్నారు.అలాగే ఉపాధి పనులు నిర్వహించిన కూలీలకు సకాలంలో కూలి సొమ్ము చెల్లించాలని చెప్పారు. తాగునీటి పరిస్థితులపై సిఎస్ సమీక్షిస్తూ ప్రకాశం బ్యారేజి నుండి నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో సకాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. కాలనీలకు ట్యాంకులు ద్వారా మంచినీటిని సరఫరా చేసే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.


అమృతమూర్తికి అశ్రునివాళి

మా అందరికీ ప్రేమానురాగాలు పంచి, మా అభివృద్ధికి సహకరించిన శ్రీమతి పరశి వాణిశ్రీ గారు.. చెరగని చిరునవ్వుతో మా అందరికీ ప్రేమ, అనురాగం, అప్యాయతలు పంచిన నీవు సదా మా హృదయాలలో కలకాలం నిలిచి ఉంటావు.... భగవంతుని దివ్య సన్నిధికి చేరిన ఈ ఆత్మకు శాంతి చేకూరాలని
వాసవిక్లబ్ వనిత విదర్భపురి గుడివాడ - 2024
శ్రీమతి పరశి వాణిశ్రీ గారు
చైర్మన్ : కృష్ణాజిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం
చైర్మన్ : ఘంటసాల నాగభూషణం సత్రం
Vn. చీదెళ్ల లక్ష్మి, అధ్యక్షురాలు | Vn. చలువాది లక్ష్మీ సురేఖ, ప్రధాన కార్యదర్శి | Vn. మండల లక్ష్మీ సుజాత, కోశాధికారి
Vn. మాటూరి పద్మ లత, Vn. తాతా రజనీ కుమారి, Vn. నూకల లక్ష్మీ శివ జ్యోతి, Vn. శేగు బబిత, Vn. గోళ్ళ మధులత, Vn. సామి జ్యోతి, Vn. కొత్త జ్యోతికుమారి, Vn. కటకం శ్రీ మహాలక్ష్మి, Vn. రవ్వా గిరిజ, Vn. తాతా పద్మ లత, Vn. రవ్వ శాంతి, Vn. జిల్లా సుధారాణి

శ్రద్ధాంజలి

శ్రీమతి పరశి వాణిశ్రీ గారు
వాసవీ క్లబ్ కార్యకలాపాల్లో చురుకుగాను, కీలకంగాను, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ అప్యాయతలు పంచిన నీవు సదా మా హృదయాలలో కలకాలం నిలిచి ఉంటావు..
వాసవీ క్లబ్ కపుల్స్, గుడివాడ
Vn. నీలిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షులు Vn. పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబ్జీ), కార్యదర్శి
Vn. పెదమల్లు గోపాలకృష్ణమూర్తి, కోశాధికారి
నేత్రదాన ప్రోత్సాహకులు : Vn. గాదె మోహన్‌బాబు, జిల్లా జాయింట్ సెక్రటరీ

భాష్పాంజలి

శ్రీమతి పరశి వాణిశ్రీ గారు
వాసవీ క్లబ్ కార్యకలాపాల్లో చురుకుగాను, కీలకంగాను, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ అప్యాయతలు పంచిన నీవు సదా మా హృదయాలలో కలకాలం నిలిచి ఉంటావు..
వాసవీ క్లబ్, గుడివాడ
Vn. టంగుటూరి వెంకట సుధాకర్, అధ్యక్షులు Vn. చుండూరి రూప సత్యకుమార్, కార్యదర్శి
Vn. సోమిశెట్టి రామకృష్ణ, కోశాధికారి Vn. తిరివీధి వెంకట సుబ్బారావు, తక్షణ మాజీ అధ్యక్షులు
పూర్వాధ్యక్షులు : Vn. దోసపాటి హరిప్రసాద్, Vn. పూర మురళీకృష్ణ, Vn. బొగ్గవరపు అశోక్ కుమార్

భాష్పాంజలి

శ్రీమతి పరశి వాణిశ్రీ గారు
వాసవీ క్లబ్ కార్యకలాపాల్లో చురుకుగాను, కీలకంగాను, ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉంటూ అప్యాయతలు పంచిన నీవు సదా మా హృదయాలలో కలకాలం నిలిచి ఉంటావు..
వాసవీ క్లబ్, గుడ్లవల్లేరు
Vn. చిట్టూరి కృష్ణమోహన్, అధ్యక్షులు Vn. కొత్త కనకదుర్గా వరప్రసాద్, కార్యదర్శి
Vn. కొత్త వెంకట కుటుంబరావు, కోశాధికారి

# శీతల పానీయాలతో ఎదురు వస్తున్న ఆర్యవైశ్య సామాజిక వర్గ ఓటరు దేవుళ్ళు



**విస్సన్నపేట,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఆర్యవైశ్య సామాజిక వర్గాల కుటుంబాలను తిరువూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ గడపగడపకు వెళ్లి ప్రభుత్వం మళ్లీ వస్తేనే పథకాలు అందుతాయని ఆర్యవైశ్య సామాజిక వర్గ ఓటర్ దేవుళ్ళకు తెలియజేశారు. గుడ్ మార్నింగ్ విస్సన్నపేట కార్యక్రమంలో భాగంగా శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర్ స్వామి వారి ఆలయ చైర్మన్ కుక్కడపు వెంకటరత్నం హనుమాన్ లడ్డు సారథ్యంలో ఉదయం నుండి ఆర్యవైశ్య సామాజిక వర్గ కుటుంబాలతో పరిచయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆ సమయంలో శీతలపానీయాలైన కూల్ డ్రింక్స్, మజ్జిగ, కూలింగ్ మినరల్ వాటర్, కొబ్బరి బొండాలు ఎదురు వెళ్లి అందించడం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు. గ్రామ వాలంటీర్లు సహాయ సహకారంలతో సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా కులమత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఒక వైసీపీ మాత్రమేనని లబ్ధి పొందే ప్రతి అవ్వకు ప్రతి తాతకు ప్రతి ఆడపడుచుకు ప్రతి అక్కకు ప్రతి అన్నకు తెలుసు అన్నారు. గతంలో సచివాలయ వ్యవస్థ లేకపోవడంతో మండలంలో మారుమూల గ్రామంలలో ఉన్నవారు ప్రభుత్వ కార్యాలయాలలో కుల దృవీకరణ ఆదాయద్రవీకరణ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పట్టాదారు పాస్ బుక్ కొరకు దరఖాస్తులు వన్ బి అడంగల్ మార్పులు చేర్పులు తదితర పనుల కొరకు మండల కేంద్రానికి వచ్చే పరిస్థితి ఉండటంతో విలువైన సమయాన్ని నగదును అధికంగా నష్టపోయే పరిస్థితి ఉండేది. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపనలో లక్ష్యంగా ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థ, ఆర్ బి కే సెంటర్లు, వెల్నెట్ సెంటర్లు అందుబాటులోకి రావడంతో విద్యా వైద్య సంబంధ సేవలతో పాటు మిగిలిన అన్ని సేవలు కూడా గ్రామాలలోకి అందుబాటులో వచ్చాయి అన్న విషయం ప్రతి గుండెకు తెలుసు అన్నారు. వేలాది రూపాయల పరీక్షలు ఉచితం ఆరోగ్యశ్రీ ద్వారా విలువైన వైద్యం నాడు నేడు కార్యక్రమం ద్వారా విద్యా వైద్య రంగాలలో దేశంలో ఎక్కడా జరగని విధంగా సాంకేతికతను మేళవించి ప్రతి పేద అన్న కుటుంబమునకు ఆర్థిక భరోసా అందించుతున్న మహోన్నత పారదర్శకత కలిగిన ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమే అని చెప్పారు. ఏ ఇంటిని టచ్ చేసిన రెండు లక్షల నుండి 5 లక్షల వరకు ప్రభుత్వ పరంగా లబ్ధి పొందిన వారే ఉన్నారనేది సర్వత్రా తెలిసిందే అని స్వామి దాసు చెప్పారు. విలువలకు విశ్వసనీతకు బ్రాండ్ అంబాసిడర్ మన జగనన్న ప్రభుత్వమేనని మాట ఇస్తే చేసి చూపించే ఏకైక నవ యువ ముఖ్యమంత్రి మన జగన్మోహన రెడ్డి మాత్రమే అని అన్నది ఎవరైనా ఒప్పుకోవాల్సిందేనన్నారు. సూర్యుడు లేత కిరణాలు ప్రచురిస్తున్న వేళలో శంకు చక్ర సహిత శ్రీ సీతారామ లక్ష్మణ శ్రీ దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వైసిపి ప్రచార కార్యక్రమం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి మీసాల సత్యనారాయణ వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వర దంపతులు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు ప్రముఖ లాయర్ ముత్య ప్రసాద్ జిల్లా నాయకులు ప్రకాష్ భూక్యా రాణి తిరువూరు ఏఎంసి డైరెక్టర్ రెడ్డి శేషగిరి రావు ఎంపీటీసీ గద్దల మల్లయ్య, సహకార సంఘ అధ్యక్షులు రెడ్డి మ-ంత్యాలరావు మాజీ అధ్యక్షులు మేకల రవి రామవరపు శ్రీను , దుర్గ శీలం శ్రీను చిన్నప్ప సతీష్ గోపి వార్డు మెంబర్ ఎల్ పవన్ ఏకే రావు మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ నెంబర్ జాఫర్ బాబా,మాజీ కో ఆప్షన్ నెంబర్ దస్తగిరి, కరీమా,బాజీ, మసీదు సంఘం అధ్యక్షులు బాజీ బాబా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సానం నాగేంద్రరావు పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముళ్ళగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థిగా ఆర్వి పల్లి సర్పంచ్ జమదగ్ని



**పెడన,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు స్వతంత్ర అభ్యర్థిగా గూడూరు మండలం రామానుజ వత్తర్లపల్లి సర్పంచి రాజుల పాటిజమదగ్ని నామినేషన్ వేశారు. నియోజకవర్గ కేంద్రం పెడనలోని రిటన్ అధికారి వెంకటరమణకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.

## మెరిట్ విద్యార్థులకు "మయూరి" శ్యామ్ దాతృత్వంతో సత్కారం..





**గూడూరు,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** బాలికల ఎస్టి మినీ గురుకులం నందు వార్షికోత్సవ సందర్భంగా మెరిట్ విద్యార్థునులకు మరియు విద్యా సంవత్సరం నందు అత్యధిక హాజరు శాతం కలిగినటువంటి విద్యార్థునులకు మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వం తో బహుమతులను ముఖ్య అతిథులుగా వచ్చిన వారి చేతుల మీదుగా అందించడం జరిగింది. సోమవారం సాయంకాలం గూడూరు రెండో పట్టణంలోని ఎస్టి మినీ గురుకుల పాఠశాల (బాలికలు) నందు జరిగిన వార్షికోత్సవ వేడుకలు మినీ గురుకులం హెడ్మాస్టర్ మేరీ ప్రియత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ మందా రాణి ,మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ 2 కాంచన , ఎస్ పి ఎస్ యు పి స్కూల్ హెడ్మాస్టర్ మాధురి సాల్మన్ ,రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మరియు మయూరి స్వీట్స్ అధినేత బండి శ్యామ సుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్) లు హాజరై వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ పిల్లలు ఎంతో క్రమశిక్షణతో భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఉన్నత విద్యలు అభ్యసించి బంగారు భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని మీ తల్లిదండ్రుల కల నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థునలకు మరియు విద్యా సంవత్సరం నందు అత్యధిక హాజరు శాతం కలిగినటువంటి వారికి మయూరి శ్యాం యాదవ్ దాతృత్వం తో ముఖ్య అతిథులుగా వచ్చిన వారి చేతులు మీదుగా బహుమతులు అందించడం జరిగింది. అలాగే కార్యక్రమంలో విద్యార్థునలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు ,చెన్నూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన బాబు, హెచ్ డబ్ల్యు ఓ ప్రసాదు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పళ్ళంరాజు



**కాకినాడ జిల్లా,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి మంగపతి పళ్ళంరాజు 2024 ఎన్నికల్లో పోటీ చేసేందుకు మంగళవారం మరో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ కనుమూరి బాపిరాజు తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆయన నివాసం నుండి కలెక్టర్ వరకు భారీ ర్యాలీ తో వచ్చి ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె, నివాస్ కు నాలుగు సెంట్ల నామినేషన్ పత్రాలను అందజేశారు, అనంతపురం బయటకు వచ్చిన పళ్ళంరాజు మీడియా తో మాట్లాడుతూ తాను ఉమ్మడి రాష్ట్రంలో ఒక సారి పార్లమెంటు సభ్యుడు గాను, సుమారు ఒక దశాబ్ద కాలం పాటు కేంద్రంలో మంత్రి గాను పనిచేసి దేశానికి మన రాష్ట్రం అభివృద్ధి కి కృషి చెసానని అన్నారు అలాగే తాను మంత్రి గా పని చేసిన సమయంలో దేశంలోను రాష్ట్రంలోను అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని చెప్పడానికి గర్వంగా ఉందని అన్నారు, పళ్ళంరాజు వెంట,చిలుకూరి పాండురంగారావు, మట్టా ప్రసాద్, కాంగ్రెస్ సిటీ అధ్యక్షుడు దాట్ల గాంధీ రాజు, బుర్రా పద్మనాభం, తాళ్లూరి రాజు, తదితరులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## నేడు అన్ని పాలిటెక్నిక్ లలో పాలిసెట్ గ్రాండ్ టెస్టు నిర్వహణ

- సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి
- పాలిసెట్ ప్రవేశ పరీక్షపై అవగాహన కల్పించేలా గ్రాండ్ టెస్టు



**అమరావతి,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ లలో ప్రవేశం కోసం నిర్వహించే "పాలిసెట్ - 2024" సన్నాహక, సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా పాలిసెట్ గ్రాండ్ టెస్టును ఏప్రిల్ 24వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు సాంకేతికి విద్యా శాఖ కమీషనర్, సాంకేతిక విద్య , శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. తొలుత ఈ పరీక్షను గురువారం నిర్వహించాలని భావించినా, ఎఫ్ఆర్ జెసి ప్రవేశ పరీక్ష నేపధ్యంలో విద్యార్థుల నుండి వచ్చిన వినతుల మేరకు ఒకరోజు ముందుగా నిర్వహిస్తున్నామన్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్ష కోసం సాంకేతిక విద్యా శాఖ ఏప్రిల్ 1వ తేదీ నుండి అందించిన ఉచిత శిక్షణకు ముగింపుగా, ప్రవేశ పరీక్షపై పూర్తి అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లలో 7273, ప్రభుత్వ 12513 మంది విద్యార్థులు శిక్షణ పొందారన్నారు. వీరందరికీ అయా కేంద్రాలలోనే ఈ పరీక్ష నిర్వహిస్తారన్నారు. పాలిసెట్ గ్రాండ్ టెస్టుకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, పాలిటెక్నిక్ లో చేరాలనుకునే ఏ విద్యార్థి అయినా ఈ సదావకశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా సమీప పరీక్షా కేంద్రాల వద్దకు నేరుగా వెళ్లి పరీక్షకు హాజరు కావచ్చని నాగరాణి స్పష్టం చేసారు. ఏప్రిల్ 27న యధావిధిగా పాలిసెట్ 2024 నిర్వహిస్తామన్నారు. పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తు, పిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉత్తమమైన మార్గం "పాలిటెక్నిక్ విద్య" మాత్రమేనని సాంకేతికి విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ విద్య పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశములను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పు%శీ%దములు చేసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లేబరేటరీలను ఆధునీకరించి, వసతి కల్పనను సైతం మెరుగుపరచామని నాగరాణి వివరించారు. ఎన్ బిఎ గుర్తింపు పొందిన 36 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ఈ విద్యా సంవత్సరము నుండి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యనందిచుటకు సాంకేతిక విద్యా శాఖ సంసిద్ధంగా ఉందన్నారు.

## మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తా: అయితా బత్తుల ఆనందరావు



**అమలాపురం,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదు-పాయాల కల్పనకు కృషి చేస్తానని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అయి-ంతాబత్తుల ఆనందరావు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో మంగవారం మండలంలో నడిపూడి, పాలగుమ్మి గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన ,టిడిపి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ప్రచారంలో అడుగడుగున జగన్ పాలన గురించి చెప్పుకొచ్చి డ్రైన్లు కరెంటు మంచినీరు సరిగా లేవని ప్రజలు ఆనందరావు దృష్టికి తీసుకువచ్చారు. మా పార్టీ తెలుగుదేశం రాగానే మీ అందరికీ కాలనీలలో డ్రెయిన్ లు,మంచినీరు కొరత రాకుండా అందుబాటులో తీసుకొస్తామని ఆనందరావు హామీ ఇచ్చారు, కొంతమంది మహిళలు ఇల్లు మధ్యలోనే నిలిచిపోయాయని, తమకు ఎటువంటి రుణాలు మంజూరు కాలేదని, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. దాంతో ఆనందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే గృహ రుణాలు మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఇప్పటి వరకూ రాజధాని లేని రాష్ట్రంగా నిలిచిపోయిందని, టిడిపి అధికారంలోకి రాగానే అమరావతిని రాజధాని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెచ్చేటి చంద్రమౌళి, పెచ్చెట్టి విజయలక్ష్మి, బొర్రా ఈశ్వరరావు, చెరుకురి సాయిరాం లింగోలు పండు. సుధా చిన్న . డాక్టర్ మానస అధికారి వెంకటలక్ష్మి, అధికారి బాబ్జి, కడియం సత్యనారాయణ, కుడుపూడి శీను, కుడుపూడి సూరిబాబు, గోసంగి శ్రీను, పెద్దిరెడ్డి రాము నల్లా వెంకటేశ్వరరావు, కుంపట్ల నాయుడు, అరిగెల మహేష్, నల్లా బ్రహ్మాజీ, తిక్కా సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ర్యాలీలో జాతీయ జెండా ఈసీకి ఫిర్యాదు - పవన్ పై చర్యలకు డిమాండు



**కాకినాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సోమవారం పిఠాపురంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో టిడిపి, భాజపా,జనసేన కూటమి పార్టీల జెండాలతో పాటు జాతీయ జెండాలను ప్రదర్శించడంపై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాకు ఫిర్యాదు అందింది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా,దేశ సమగ్రతకు చిహ్నమైన జాతీయ పతాకాన్ని ఎన్నికలలో రాజకీయ పార్టీల జెండాల తో కలిపి ప్రదర్శించడాన్ని బాపట్ల జిల్లాకు చెందిన ఎన్.నాగార్జునరెడ్డి తప్పుబట్టారు.పవన్ ర్యాలీని ప్రసార,మద్యామాలల్లో చూసిన నాగార్జున రెడ్డి ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు.దీంతో భారత ఎన్నికల ప్రక్రియను ఉల్లంఘించి,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడినందుకు పవన్ కళ్యాణ్ పైనా, అందుకు సహకరించిన వారందరిపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వీడియో క్లిప్పింగ్స్, ఫొటోలతో సహా ఆధారాలను ఆయన ఈసీకి అందజేశారు.

## నేడు పెంకే శ్రీనివాస్ బాబా నామినేషన్



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ రెబల్ అభ్యర్థిగా కాకినాడ రూరల్ నుండి పెంకే శ్రీనివాస్ బాబా తన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. మంగళవారం బాబా తన స్వగృహంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 24వ తేదీ బుధవారం ఉదయం 10గంటలకు సర్పవరం రోడ్డులో గల శుభా నికేతన్ స్కూల్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ రూరల్ తహశీల్దారు కార్యాలయానికి చేరుకొని తమ నామినేషన్ దాఖలు చేస్తానని బాబా తెలిపారు.గత 15 ఏళ్లుగా తెలుగు దేశం పార్టీ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, పార్టీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ పటిష్టకు ఎంతో కృషి చేసాని తెలిపారు.అటువంటి తన అభ్యర్థిత్వం పరిగణించే అంశంలోకి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తీసుకోకపోవడంతో తాను నిరాశకు లోనయ్యానని దీంతో రెబెల్ గా నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిపారు.తనను కాకినాడ రూరల్ నియోజకవర్గం ఓటర్ల ఆశీర్వదించాలని బాబా కోరారు. జనసేనాని పవన్ కళ్యాణ్ వల్ల కాకినాడ రూరల్ సీటు బీసీల నుండి చేజారిందని బాబా ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ములసా నాగేశ్వరరావు,ములసా బాబురావు,అడపా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యదర్శిగా నియమితులైన స్రవంతికి అభినందనలు వెల్లువ...

- శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమితులైన స్రవంతిని పలువురు బిజెపి నాయకులు అభినందనలు తెలియజేశారు. వివేకానంద నగర్ డివిజన్ లోని వడ్డేపల్లి రాజేశ్వర్ రావు నివాసంలో బీజేపీ కార్యదర్శిగా ఎన్నికైన స్రవంతిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని, బీజేపీ గెలుపుకై మరింత కష్టపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా కో కన్వీనర్ పద్మయ్య, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న సీనియర్ జర్నలిస్టు పసుపులేటి చైతన్య



**విజయవాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** సర్వజన్ మందిర్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టు అవార్డు ప్రధాన ఉత్సవం లో భాగంగా విజయవాడ బందర్ రోడ్డు లోని బాల భవన ఉత్సవంలో ఉత్తమ జర్నలిస్టు అవార్డులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వజన్ మందిర్ సేవ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ లేగల సాయి శ్రీనివాస్, వెంకటలక్ష్మి దంపతులచే సీనియర్ జర్నలిస్టు పసుపులేటి చైతన్య కు ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ సర్వజన మందిర్ సేవ సొసైటీ ఆధ్వర్యంలో లేగుల సాయి శ్రీనివాస్, వెంకట్ లక్ష్మి దంపతులు ఉత్తమ జర్నలిస్టుల అవార్డులు ఇవ్వడం అనేది చాలా సంతోషకర విషయం అన్నారు. ప్రతి జర్నలిస్టు నిబద్ధతతో పనిచేస్తూ వారి వృత్తికి గౌరవం తెచ్చేలా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు, కుటుంబ సభ్యులు పాత్రికేయ మిత్రులకు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో చేరిన కొవ్వూరు వైసీపీ సీనియర్ నాయకులు



**కాకినాడ రూరల్,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం కొవ్వూరు గ్రామంలో రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవింద్ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు తిరుమలసెట్టి వెంకటేశ్వర రావు,తిరుమలశెట్టి మౌళి వార్డు మెంబర్లు వైసీపీ 7వ వార్డు మెంబరు రెడ్డి ముసలయ్య,13వ వార్డు మెంబరు కాకి ముసలయ్య ఆ పార్టీకి చెందిన గ్రామ పెద్దలు,యువకులు సుమారు 100 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై నేడు కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన,టీడీపి,బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) సమక్షంలో జనసేనలో చేరారు వారందరికీ నానాజీ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## భారీగా పట్టుబడిన మద్యం -ఎస్సై మహాలక్ష్మణుడు వెల్లడి



**వీరులపాడు మండలం,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** ఏసిపి రవికిరణ్ ఆదేశానుసారం నందిగామ రూరల్ సీఐ చంద్రశేఖర్ మరియు ఎస్సై మహాలక్ష్మణుడు తమ సిబ్బందితో వీరులపాడు మండలం వీ అన్నవరం గ్రామ శివారు లో మధిర మండలం చిలుకూరు గ్రామం వైపు వెళ్ళు ఏపీ 16 టి వై 31 0 1 అను నెంబర్ గల అప్పి ఆటో ను చేదించి పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు 80 అక్రమ మద్యం బాక్సులలో 75 ఓల్డ్ అడ్మిరల్ ఐదు బాక్సులు మ్యాన్షన్ హౌస్ కంపెనీకి చెందినవిగా మొత్తం 3840 మద్యం సీసాలు గా గుర్తించి వాటివిలువ 5,08,800 రూపాయలు అని తెలిపారు. ఈ కేసులో జానపాటి శ్రీరాములు మరియు అనంత మాధవ ఈ ఇద్దరు చిలుకూరు గ్రామం మధిర మండలం ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వారు గా గుర్తించి అరెస్టు చేశారు. లగడపాటి శ్రీను ఎస్ఎల్వి వైన్ షాప్ ఓనర్ పరమేశ్వరరావు లు పరారీలో ఉన్నారు. వీరి కోసం ప్రత్యేక టీములు గాలిస్తున్నాయి. ఈ టీమ్ లో కానిస్టేబుల్స్ షేక్ .సుల్తాన్ వేముల నాగేశ్వరరావు, ఆర్ రాకేష్ ,ఎస్ శ్రీనివాస్ నాయక్, వి నరసింహారావు, డానియల్ పాల్గొన్నారు.

## కమలాపురం అంగన్వాడీలో వార్షికోత్సవం



**పెడన,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం కమలాపురం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పండుమిల్లి ప్రాజెక్టు పరిధిలోని చెన్నూరు సెక్టార్ లో ఈ కార్యక్రమాన్ని సమగ్ర శిశు అభివృద్ధి పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలబాలికలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. గడచిన సంవత్సరం కాలంగా వీరి ప్రతిభా పాటవాలను ప్రదర్శింపజేశారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కూడా బాలబాలికల తల్లిదండ్రుల సమక్షంలోనే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పవల్లి పాఠశాల ఉపాధ్యాయిని బాల భారతి అంగన్వాడీ కార్యకర్తలు వాణిశ్రీ రంగనాయకమ్మ అనురాధ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కే ఎల్ ఆర్ 68 వ జన్మదిన సందర్భంగా కాలేష ఆధ్వర్యంలో పిల్లలకు అల్పాహారం పండ్లు పంపిణీ..



**జవహర్ నగర్, ఏప్రిల్, 23:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ కార్పొరేషన్ బడుగు బలహీన వర్గాల, ఆశాజ్యోతి ప్రియతమ నాయకులు మేడ్చల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సామాజిక, స్పృహ కలిగిన మహోన్నత వ్యక్తి కిచ్చన్న లక్ష్మారెడ్డి, 68 వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి మరియు కాంగ్రెస్ ( ఐ) నాయకులు టి .కాలేష ఆధ్వర్యంలో పిల్లలకు అల్పాహారం పండ్లు ఫలహార పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి 68 వ పుట్టినరోజున కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ది: 23-04-2024 మంగళవారం రోజున స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సుక్కమ బస్తీలో తన నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. మృదు స్వభావి, స్నేహశీలి, పీడిత వర్గాల ఆశాజ్యోతి కే ఎల్ ఆర్ 68 వ పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించుకోవాలని టీ. కాలేష ,షర్మిల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆయన ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకున్నారు. ఆయు ఆరోగ్యాలతో మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని పిల్లలు దేవుళ్ళు అంటారు. ఆ దేవుళ్ళ దీవెనలు వారికి అందించాలని వారు ఈ సందర్భంగా పిల్లల సమక్షంలో కేక్ కట్ చేస్తూ మా పిల్లల రూపంలో దేవుళ్లను చూస్తూ ఆశీస్సులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ నివాస పిల్లలు మరియు కుటుంబ సభ్యులు షర్మిల షేక్ ముర్తుజా హైదర్ , షేక్ అజ్మతుల్ హైదర్, నూర్ లైన్ ఫాతిమా, సూరజ్, సాధన, అస్మ తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుని శోభాయాత్ర ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (వార్తాప్రభ):**హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమంతుని శోభ యాత్రను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్,నర్సింహ గౌడ్,వీరేశం గౌడ్,రాజు ముదిరాజ్, సత్యనారాయణ,శ్రీకాంత్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## మజ్జిగ పంపిణీ కేంద్రం ప్రారంభం




**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (వార్తా ప్రభ):**చందనగర్ డివిజన్ పరిధిలోని చందనగర్ లో గల శ్రీ వెంకటేశ్వర ఆలయం నందు డివిజన్ యువనాయకులు,కేఎస్ బేకరీ,కే గ్రిల్ అధినేత కట్ల శేఖర్ రెడ్డి ఏరాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ తో కలిసి ప్రారంభించి ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాలొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,సునీత ప్రభాకర్ రెడ్డి,హరి కిషన్,చందర్ రావు,కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌందర్యరాజన్,ఎండి గౌస్,శాంత,డివిజన్ నాయకులు, ప్రజలు, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA**
**O.S. No. 97 of 2020**

Between :-
Pyloor Sivarama Krishna,
Son of Rama Swamy, Hindu,
Aged About 50 Years,
Resident of 43-130-4,
Sundaraiah Road,
Ajit Singh Nagar, Vijayawada.
... Petitioner/Plaintiff
AND
Coimbatore Padma, W/o. M.S. Parameswaran, Housewife,
Residing at Plot No. 404,
Vth Floor, Fancy Green Apartments, Babu Sub Palaya,
Bangalore, Karnataka-560043.
2. Coimbatore Ganesh, Hindu,
Aged About 60 Years,
Private Employee,
Residing at F-2, Block-45,
Main Road, Lakshmipuram,
Guntur.
3. Coimbatore Balasubrahmanyam,
Hindu, Aged About 42 Years,
Working as Temple Priest,
2nd Lane, Sai Balaji Nagar,
Narasaraopet-522601.
... Respondents/Defendants

In the above Suit Summons are not serving to the Respondents/ Defendants and they are not taking Summons since many Adjournments and the case was posted to 03-05-2024 for appearance of the Respondents/ Defendants must attend before Principal Junior Civil Judge, Vijayawada at 10-30 A.M. Personally or through their Counsel elsewhere, all the Defendants remains exparte.
(By Order of the Hon'ble Court)

**T.V. Dasaradha Ramesh**
Advocate
Payakapuram, Vijayawada-15,
Ph. 9966096999.
23-4-2024

**కోర్టు ప్రకటన**

**IN THE COURT OF THE 4TH ADDL. DISTRICT COURT CUM PRINCIPAL FAMILY JUDGE VIJAYAWADA**
**F.C.O.P. No. 1116/2023**

Between :-
1). Chadalawada Vijaya Kumar
... Petitioner
And
Mungara Rani Sirisha
... Respondent
To,
Mungara Rani Sirisha,
W/o. M. Krishna Reddy, Hindu,
Aged About 47 Years,
R/o. 30-13-15, Kothavanthena Centre, Vijayawada, NTR Dist.

పై కోర్టులో పై నెంబరు ఎఫ్.సి.ఒ.పి. నెం. 1116/2023 శ్రీ ప్రిన్సిపల్ ఫ్యామిలి జడ్జి వారి కోర్టు నందు రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం మీ వాదనలు వినిపించు కొనుటకు ది. 24-05-2024 నకు వాయిదా వేసినారు. కావున సదరు తేది పగలు 10-30 ని.లకు మీరు గాని, మీ తరుపున న్యాయవాది గారు గాని హాజరై తమకు గల అభ్యంతరాలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

**ఇట్లు:**
**చదలవాడ విజయకుమార్**
**పిటీషనర్**
రెసిడెన్స్ ఫ్లాట్ నెం. 110,
అపర్ణ ఉస్మాన్ ఏవరెస్టు, కేశవనగర్,
మెట్టుగూడ, హైదరాబాద్.

## కాసాని నామినేషన్ కు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు





**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ లోని తహసీల్దార్ కార్యలయంకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,హమీద్ పటేల్,జూపల్లి సత్యనారాయణ,నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సింధు ఆదర్శ్ రెడ్డి,మంజుల రఘునాథ్ రెడ్డి,రోజాదేవి రంగరావు,మాజీ కార్పొరేటర్ శ్రీ సాయి బాబా,బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల తో కలిసి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రింగ్ రోడ్డు టోల్ గేట్ వద్ద జెండా ఊపి భారీ వాహన శ్రేణి ర్యాలీతో బయలుదేరిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని,కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని,అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని,ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి ని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు అని,బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి,సమిష్టి కృషి తో పని చేద్దాం అని , అఖండ మెజారిటీ తో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు,బస్తి కమిటీ మెంబర్లు,ఉద్యమకారులు,బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టించిన ఎన్డీఏ అభ్యర్థి కామినేని నామినేషన్ ర్యాలీ.

### కామినేని జన ఉగ్రరూపం,వేలాది మంది జనంతో కామినేని,



**కైకలూరు ఏప్రిల్ 23 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గ నలుమూలల నుండి నాలుగు మండలాల నుండి, సుమారు 20,000 మంది స్వచ్ఛందంగా, వేలాదిగా తరలివచ్చిన కైకలూరు నియోజకవర్గం ప్రజానీకం, తమ తమ వాహనాల్లో కామినేని నామినేషన్కు తోడుగా వెళ్తున్న దృశ్యాలు, ఈ నామినేషన్ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు బిజెపి పార్టీ నాయకులు ,కార్యకర్తలు వేలాదిగా పాల్గొని తమ నాయకుడు కామినేని శ్రీనివాస్ కు మద్దతుగా ర్యాలీలో పాల్గొని, కామినేని కు జై కొడుతూ ర్యాలీ సాగింది, ఈ ర్యాలీ జనసంద్రంగా కైకలూరు ఏ మూల రోడ్లు ఖాళీ లేకుండా వేలాది మంది జనంతో నిండిపోయాయి, కామినేని శ్రీనివాస్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు.



కామినేని నామినేషన్ సమర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, నేను ఎమ్మెల్యేగా మంత్రిగా చేసినప్పుడు కైకలూరు ఎంతో అభివృద్ధి చేశానని, ఇప్పుడున్న ఎమ్మెల్యే డిఎన్ఆర్ కు కైకలూరు అభివృద్ధి పట్టడం లేదని, సంపాదన ధ్యేయంగా దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. నేను మీకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, కైకలూరు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా ప్రజానీకం పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాది బచ్చలకూర రామచంద్రయ్య కు సంతాపం

### ఫుల్ కోర్టు రిఫరెన్స్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్





**కొత్తగూడెం లీగల్ ఏప్రిల్ 23 ( వార్తా ప్రభా ప్రతినిధి ) ::** కొత్తగూడెం సీనియర్ న్యాయవాది బచ్చలకూర రామచంద్రయ్య మృతికి సంతాపంగా జిల్లా కోర్టులో న్యాయమూర్తులు న్యాయవాదులు అందరితో సంతాప సమావేశం మంగళవారం ఉదయం నిర్వహించారు. ముందుగా రెండు నిమిషములు మౌనం పాటించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు న్యాయవాదులు రామచంద్రయ్య సేవలను కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో జన్మించిన రామచంద్రయ్య ఉస్మానియా యూనివర్సిటీ నుండి లా పట్టా అందుకున్నారు. 1978 లో న్యాయవాదిగా కొత్తగూడెం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లో చేరారు. న్యాయవాదిగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా కొత్తగూడెం, సత్తుపల్లి లలో సేవలను అందించారని యూనియన్ న్యాయవాదులకు మార్గదర్శి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, ఎం శ్యాం శ్రీ, గొల్లపూడి భానుమతి, బత్తుల రామారావు, వి. శివనాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ లు మాట్లాడుతూ రామచంద్రయ్య లాంటి సీనియర్ లాయర్ కోల్పోవడం ఈ తరం న్యాయవాదులకు తీరనిలోటని బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు , ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సయ్యద్ సాదిక్ పాషా, అరకాల కరుణాకర్, ఎస్ ప్రవీణ్ కుమార్, డి.రవి కుమార్ మహిళ రిప్రజెంటేటివ్ నల్లమల ప్రతిభ పబ్లిక్ ప్రాసెక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, ఏజిపి ఏపూరి బాబురావు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పివిడి లక్ష్మి, వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్, ఏ పి పి ఏన్. లావణ్య సీనియర్ ఎస్ విజయ భాస్కర్ రెడ్డి, గాజుల రామ్మూర్తి పలివెల గణేష్ బాబు, ఎర్రపాటి కృష్ణ మారపాక రమేష్, సుమంత్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

## బెంగళూరులో పంక్చర్ మీడియా



**బెంగళూరు** బెంగళూరులో పంక్చర్ మీడియా బెంగళూరులో కొత్తరకం మాఫియా పుట్టుకొచ్చింది. అదేంటంటే పంక్చర్ మాఫియా. ఇది నగరంలో క్రియాశీలకంగా మారింది.పంక్చర్ దుకాణం ఉన్నచోట కు ఒక కిలోమీటర్ పరిధిలో రహదారులు, కుడళ్ళు వద్ద చిన్న చిన్న మేకులు తీగలు దుండగులు వేస్తున్నారు. ఇవి గుచ్చుకోగానే టైర్లు పంచరవుతాయి. దీనితో కొందరు నగదు సంపాదించుకుంటున్నారు. ఇటీవల ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువైనాయి. ఇటీవల అశోక నగర్ ఠాణా ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఉన్న మేకులు చువలు తొలగిస్తూ వాహనదారులకు మద్దతుగా నిలుస్తున్నారు. రహదారులు దత్త పీఠానికి వెళ్లే మార్గంలోనే మేకులు వేసే మాఫియా ఉంది. ఈ ప్రధాన కూడలి లలోసీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తేనే ఇలాంటి మాఫియాను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు. బెంగళూరులో కొత్తరకం మాఫియా పుట్టుకొచ్చింది. అదేంటంటే పంక్చర్ మాఫియా. ఇది నగరంలో క్రియాశీలకంగా మారింది.పంక్చర్ దుకాణం ఉన్నచోట కు ఒక కిలోమీటర్ పరిధిలో రహదారులు, కుడళ్ళు వద్ద చిన్న చిన్న మేకులు తీగలు దుండగులు వేస్తున్నారు. ఇవి గుచ్చుకోగానే టైర్లు పంచరవుతాయి. దీనితో కొందరు నగదు సంపాదించుకుంటున్నారు. ఇటీవల ఈ తరహా ఫిర్యాదులు ఎక్కువైనాయి. ఇటీవల అశోక నగర్ ఠాణా ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఉన్న మేకులు చువలు తొలగిస్తూ వాహనదారులకు మద్దతుగా నిలుస్తున్నారు. రహదారులు దత్త పీఠానికి వెళ్లే మార్గంలోనే మేకులు వేసే మాఫియా ఉంది. ఈ ప్రధాన కూడలి లలోసీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తేనే ఇలాంటి మాఫియాను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని వారు పేర్కొన్నారు.

## అన్నేరావు పేట లో మంచినీటి ఎద్దడి

**రెడ్డిగూడెం ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం మండలం, అన్నేరావుపేట గ్రామంలో బిసి ఏరియాలో మంచి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గౌడ బజారులో ఈ తీవ్రత అధికంగా ఉందని స్థానికులు ఆంథోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే మే నెలలో ఎండతీవ్రతకు మంచి నీటి సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ వారికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనుక అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

**మోటార్ల వలన ఇబ్బందులు:**గ్రామ పంచాయతీ ట్యాప్ లకు మోటార్లు బిగించడం వలన ఈ సమస్య ఏర్పడిందని సర్పంచ్ రమేష్ తెలిపారు. పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యలు గురించి మాత్రం ఆయన చెప్పలేదు.

## గ్రంధాలయం లో చదువుకుని ఉద్యోగము సాధించిన విద్యార్థికి అభినందన



**విజయవాడ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఠాగూర్ స్మారక గ్రంథాలయం గవర్నర్ పేట, విజయవాడ నందు ఉద్యోగం సాధించిన విద్యార్థికి సన్మాన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన రైల్వే పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన సూరవరపు అనింద్ర రెడ్డి అను విద్యార్థి సెంట్రల్ రైల్వే డిపార్ట్ మెంట్ లో అసిస్టెంట్ టీ.ఆర్.డి గా ఉద్యోగం పొందినారు. ఈ సందర్భముగా గ్రంథాలయాదికారిణి విద్యార్థుని నీ శాలువా, జ్ఞాపిక తో సత్కరించి అభినందనలు తెలిపినారు. ఆమె మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాలు పొందటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యోగం బాగా నిర్వహిస్తూ మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. అనీంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం లో చదువుకోవటం చాలా సౌకర్యంగా ఉందని, కష్టపడి చదివితే ఫలితం ఉంటుందని, ఎన్నిసార్లు అపజయం పలకరించినా సరే మరింత ఉత్సాహంతో చదువుతూ ప్రయత్నం చేయాలి, మధ్యలో నిరాశతో ప్రయత్నాలను విరమించకూడదు అని అన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయాదికారిణి కె.రమా దేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక.



**కూకట్ పల్లి, ఏప్రిల్ 23(వార్తప్రభ)** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నిక మంగళవారం జరిగింది. సంఘం అధ్యక్షుడిగా నత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మురళీ కృష్ణ మోహన్,లింగారెడ్డి , రఘుపతి రావు, ప్రధాన కార్యదర్శిగా స్వరూప ,నిర్వాహక కార్యదర్శిగా హన్మంతరావు , కోశాధికారిగా శ్రీనివాస్రావు, సంయుక్త కార్యదర్శిగా చంద్రశేఖర్ , శ్రీధర్, కిషోర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్రెడ్డి, చిన్న కొండయ్య, హన్మంతరావు, శ్రీధర్, శ్యామలరావు, వినోద్ , రామకోటేశ్వర్రావు, లావణ్య, గోపాల్లు ఎన్నికయ్యారు. కాలనీ అభివృద్ధికి పాటుపడతామని నూతన కార్యవర్గ అధ్యక్షులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన సంఘ ప్రతినిధులను కాలనీ వాసులు అభినందించారు.

## శ్రీ కనకదుర్గమ్మ ప్రచార రథానికి అడుగడుగునా భక్తులు బ్రహ్మారథం

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి వారి ఆధ్వర్యంలో మంగళవారం పౌర్ణమి సందర్భముగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు కొరకు మరియు ధర్మప్రచారం నిమిత్తం



వేద పండితుల మంత్రోచ్ఛరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందితో ఉ.05.55 గం. ల సమయంలో శాస్త్రోక్తముగా పూజలు నిర్విహించి, ఆలయ ఈవో కె ఎస్ రామరావు కొబ్బరి కాయ కొట్టి గిరిప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ కే వి ఎస్ కోటేశ్వర రావు మరియు ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు విశేషముగా పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్ధలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి.

## బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్న భువనేశ్వరి.



**బెంగళూరు:** బెంగళూర్ టిడిపి అధినేత ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి మంగళవారం బెంగుళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం భువనేశ్వరి ఆంధ్ర ప్రదేశ్, కుప్పంకు బయలుదేరి వెళ్లారు

# ఎడిటోరియల్

## 2024 వేవ్ లెస్ ఎలక్షన్స్...!?

ప్రతీ ఎన్నికకూ ఒక చరిత్ర ఉంది. ప్రతీ ఎన్నిక వెనక ఒక భావోద్వేగం ఉంది. ప్రతీ ఎన్నిక వెనకాల ఒక రాజకీయ సంచలనం ఉంది. కానీ 2024 ఎన్నికలకు మాత్రం అలాంటి ప్రత్యేకత ఏదీ లేదని తెలుస్తోంది. ఏడు దశల ఎన్నికలు లోక్ సభకు జరుగుతున్నాయి. ఏకంగా నెలన్నర పాటు సాగే ఈ భారీ ఎన్నికల కసరత్తులో తొలి దశ పూర్తి అయింది. మలి దశ ఈ నెల 26న జరగనుంది. అయితే ఇప్పటికే ప్రచారం దేశంలో సాగుతోంది. కానీ ఎక్కడా చడీ చప్పుడూ అయితే రాజకీయంగా లేదు అనే అంటున్నారు. నిజానికి దేశంలో ఎన్నికలు అంటే ఆ హెూరే వేరుగా ఉంటూ వచ్చేది. దాదాపుగా అర్ధ శతాబ్దంగా చూస్తే ప్రతీ ఎన్నికకూ ఒక రాజకీయ అంశం ముఖ్య భూమిక పోషిస్తూ వచ్చింది. 1971లో జరిగిన ఎన్నికలకు ఇందిరాగాంధీ నవ్య నూతన నాయకత్వం అదే విధంగా పాకిస్థాన్ మీద భారత్ యుద్ధంలో సాధించిన విజయం ముఖ్య భూమిక పోషించాయి. దాంతో కాంగ్రెస్ ఎన్నడూ లేని విధంగా భారీ మెజారిటీని సొంతం చేసుకుంది. ఇందిరాగాంధీ ఆ ఎన్నికల తరువాత తిరుగులేని నేతగా మారారు. ఐరన్ లేడీ అన్న బిరుదు అందుకున్నారు. ఇక 1977 గురించి అందరికీ తెలుసు. ఆ ఎన్నికలు దేశంలో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జరిగాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ అంటూ సాగిన ఆ ఎన్నికలు దేశంలో స్వాతంత్రం వచ్చాక కాంగ్రెస్ కి తొలిసారి ఓటమిని చూపించాయి. విపక్షాలు అన్నీ కూటమిగా జట్టు కట్టి కేంద్రంలో జనతా ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఇక 1980లో జరిగిన ఎన్నికలు చూసుకుంటే ఇందిరాగాంధీ మరోసారి వీర విహారం చేయడం సుస్థిర ప్రభుత్వం అన్న ఆమె ఇచ్చిన పవర్ ఫుల్ నినాదం పనిచేయడం ద్వారా కాంగ్రెస్ అద్భుతమైన విజయం సొంతం చేసుకుంది. ఇక 1984లో ఇందిరాగంధీ దారుణ హత్యతో విపరీతమైన భావోద్వేగం దేశమంతా చెలరేగింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ కి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 404 కి పైగా ఎంపీ సీట్లు దక్కాయి. అదే విధంగా చూసుకుంటే 1989లో జరిగిన ఎన్నికలు నాటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వం అవినీతి చేసిందని బోఫోర్స్ కుంభకోణం వంటి వాటి మీద సాగిన ఎన్నికలు నేషనల్ ఫ్రంట్ గా ఏర్పడిన విపక్షాలు అన్నీ ఆ ఎన్నికల్లో గెలిచి రాజీవ్ ని మాజీ గా చేశాయి. 1991లో జరిగిన ఎన్నికలు రాజీవ్ మరణం తరువాత మరోసారి సానుభూతి పవనాలతో సాగాయి. కాంగ్రెస్ ని అధికారంలోకి తెచ్చాయి. 1996లో జరిగిన ఎన్నికలు దేశంలో విపక్షాలకు ఒక్క చాన్స్ అంటూ సాగాయి. అలా 1996లో విపక్షాలు యునైటెడ్ ఫ్రంట్ అంటూ అధికారాన్ని పంచుకున్నాయి. ఇక 1998లో జరిగిన ఎన్నికలలో బీజేపీ మాకూ ఒక్క చాన్స్ అంటూ ముందుకు వస్తే జనాలు ఆ పార్టీని ఏకైక పెద్ద పార్టీగా నెగ్గించారు. మిత్రులతో అధికారంలోకి వచ్చింది. ఇక 1999లో జరిగిన ఎన్నికలు ఒక్క ఓటుతో వాజ్ పేయ్ ప్రభుత్వం పడిపోయింది అన్న సానుభూతితో పాటు కార్గిల్ యుద్ధం నేపథ్యమో జరిగి వాజ్ పేయ్ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి పట్టం కట్టాయి. ఇక 2004లో జరిగిన ఎన్నికలు బీజేపీ పాలనలో దేశం వెలవెలబోతోంది అని కాంగ్రెస్ చేసిన ప్రచారానికి జనాల మద్దతు దక్కించుకుని యూపీఏ సర్కార్ అధికారం చేపట్టింది. అదే విధంగా 2009లో యూపీఏ ప్రభుత్వానికి మరోసారి అధికారం కావాలని కోరినపుడు జనాలు ఆమోదించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నడపగలదు అంటూ ప్రజల వద్దకు వెళ్ళి మన్ననలు పొందినదిగా చూడాలి. 2014లో చూస్తే నరేంద్ర మోడీ జాతీయ తెర మీద తొలిసారిగా మెరిసి దేశాన్ని గుజరాత్ మోడల్ అంటూ ఆకర్షించారు. అంతే కాదు ఆయన అప్పటికి పదేళ్ళ యూపీఏ ప్రభుత్వం అవినీతిని ఆసరాగా చేసుకుని ఎండగడుతూ ముందుకు సాగారు. ఫలితంగా తొలిసారిగా పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. ఇక 2018లో చూస్తే పాకిస్తాన్ మీద జరిగిన మెరుపు దాడులు పూల్వామా దాడులతో దేశాన్ని కాపాడేది తామే అంటూ భావోద్వేగంతో కూడిన ప్రచారం బీజేపీ చేసుకుని ఎన్నికలను మరోసారి అధికారంలోకి వచ్చింది. ఇపుడు చూస్తే ఏ నినాదమూ కనిపించని ఎన్నికలుగా చూడాల్సి ఉంటుంది. 2024లో బీజేపీ తమకు నాలుగు వందల సీట్లు అని ఎంచుకున్న నినాదం రాజకీయంగానే చూడాలి తప్ప భావోద్వేగంగా చూడడానికి లేదు అని అంటున్నారు. అయితే ఈ నినాదం ప్రజల బుర్రలోకి ఎక్కకపోగా ఫెయిల్ అయ్యే చాన్స్ ఉందని అంటున్నారు.

## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్, కమ్యూనికేషన్స్ స్కిల్ క్లాస్ లను ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 23 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీ.ఎస్ .పి .ఆర్ గ్లోబల్ స్కూల్ లో శ్రీ. ఎస్. పి ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్ క్లాస్ లను మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ సదవకాశాన్ని ధనిక, పేద, చిన్న, పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని ఆధునిక సమాజంలో పోటీని ఎదుర్కొనే విధంగా సమాచార నైపుణ్యతను, ఉద్యోగ అవకాశాల వేటలో ఎంతగానో ఉపయోగపడే పర భాష అయినటువంటి ఇంగ్లీష్ భాష పై పట్టును పెంచుకోవాలని తెలియజేశారు.

## కృష్ణా నది నుండి తరలిస్తున్న అక్రమ మద్యం రవాణాని ముఠా గుట్టు రట్టు చేసిన సెబ్



**జగ్గయ్యపేట ఏప్రిల్ 23 (వార్తప్రభ)**ఏపి రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యం సరిహద్దు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల సిబ్బంది కళ్ళు గప్పి కృష్ణా నదీ మార్గం ద్వార అంధ్ర ప్రదేశ్,తెలంగాణా మార్గం వెంబడి రవాణాని జగ్గయ్యపేట మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో తెలంగాణ మద్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు రాబడిన సమాచారాన్ని తెలుసుకున్నారు.ఆ ముఠా తెలంగాణ మద్యాన్ని నది వెంబడి జయంతిపురంలోకి తరలించడానికి రావిరాల నది నుండి ద్విచక్ర వాహనం ద్వారా జయంతిపురం పరిసర ప్రాంతాలకు తెలంగాణ రాష్ట్రం మద్యంను సరఫరా చేస్తున్న ప్రయత్నించిన ముఠా యొక్క ప్రయత్నాని జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ వారు విఫలం చేసారు. జయంతి పురం గ్రామంనకు చెందిన బాణావతు కోటేశ్వరరావు (బోడ్కా) మరియు బాగావతు మణికంఠ,వేదాద్రి గ్రామంకు చెందిన మూడా సేవ మూడు ద్విచక్ర వాహనములపై 407 మద్యం బాటిల్స్ ( 180 ఎంల్ ) నుండి, వాహనాలను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని,వారి వద్ద నుండి సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని,వేదాద్రి గ్రామానికి చెందిన మూడ సేవ పరారి అయ్యారని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ మణికంఠ రెడ్డి తెలియజేశారు.

## జై భారత్ నేషనల్ పార్టీ బలం ప్రజా మ్యానిఫెస్టోనే

### భారీ ర్యాలీతో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన రాము నామినేషన్









**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా మ్యానిఫెస్టో జై జైభారత్ నేషనల్ పార్టీ బలం అని, దీనిని తమ పార్టీ అధ్యక్షుడు నెలల తరబడి ప్రజారంజకంగా రూపొందించారని జైభారత్ నేషనల్ పార్టీ విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు (రాము) అన్నారు. మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. మిగతా పార్టీలకు భిన్నంగా క్రమశిక్షణతో జనమంతా రెండు వరుసల్లో బారులు తీరగా, మధ్యన పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ బ్యానర్లతో పోతిన రాము తన నామినేషన్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు చిట్టినగర్ కొత్త అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన రాము, అక్కడి నుంచి ర్యాలీగా, చిట్టినగర్, పోతిన రామారావు రోడ్డు, బ్రాహ్మణవీధి, రథం సెంటర్, దుర్గగుడి మీదుగా భవానీపురం ఆర్.ఓ. కార్యాలయానికి చేరారు. మధ్య మధ్యలో ఆయన ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ, జైభారత్ మ్యానిఫెస్టోని వివరించారు. తాను ఎన్నిక అయితే, విజయవాడ పశ్చిమ రూపురేఖలను మారుస్తానని, నియోజకవర్గాన్ని ఏటా వంద కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భవానీపురం ఆర్.ఓ. కార్యాలయం చేరుకుని తన నామినేషన్ దాఖలు చేశారు. జైభారత్ పార్టీ లీగల్ ప్రెసిడెంట్ మహంత్ నాయర్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ అనంతరం అభ్యర్థి పోతిన రాము మీడియాతో మాట్లాడుతూ, జేడీ లక్ష్మీనారాయణ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో బలంతో, పశ్చిమలో తనకున్న బలంతో జైభారత్ జయకేతనం ఎగురవేస్తామన్నారు. పశ్చిమలో ప్రగతికి తాను ప్రత్యేక ప్రణాళికతో ఉన్నానని, స్థానికుడిగా తనకు ఇక్కడి సమస్యల్నీ తెలుసని పోతిన రాము చెప్పారు. ముఖ్యంగా తాను కొండ ప్రాంతవాసులకు పట్టాల సమస్య, శానిటేషన్, మెట్ల మార్గం అభివృద్ధిపై దృష్టి పెడతానని పోతిన వెంకట రామారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో జైభారత్ అధికార ప్రతినిధి కొడాలి ఏకాంబరం, రాష్ట్ర కార్యదర్శి రవికిరణ్, క్యాంపెన్ ఇన్ ఛార్జి యెన్నేటి మహేష్, తమ్మిన శ్రీనివాస్, రాయన మణి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) నామినేషన్ దాఖలు



**మచిలీపట్నం ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక పరగ్రహారం బాబా దర్గాను సందర్శించుకుని, హనుమాన్ జయంతి ఆశీస్సులు అందుకని నిండు పౌర్ణమి రోజున ఒక యువ కిశోరం ఉవ్వెత్తున ఎగిసింది.. విజయోస్తు.. దిగ్విజయోస్తూ అంటూ అశేష ప్రజానీకం కోలాహలంగా వెంట నిలవగా, సుల్తాన్ నగరం ఆంజనేయస్వామి దేవాలయ సందర్శనం, మచిలీపట్నం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో కుటుంబ సభ్యుల దీవెనలతో ప్రాణ సమానమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల మద్దతుతో పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) రాజకీయ జైత్రయాత్ర మంగళవారం ఉదయం ఎంత ఉత్సాహంగా ప్రారంభమైంది. మచిలీపట్నం ప్రధాన వీధులలో ' జై జగన్ ..జై పేర్ని నాని.. జై పేర్ని కిట్టు ' అంటూ నినాదాల హెూరుతో మారుమోగింది. చారిత్రాత్మక కోనేరు సెంటర్ సాక్షిగా యువనేత ప్రస్తానం ప్రారంభమైంది. వేలాదిమంది ప్రజలు మచిలీపట్నం నియోజకవర్గ రూరల్ అర్బన్ ప్రాంతాల నుంచి తరలిరాగా యువనేత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నామినేషన్ ర్యాలీ ఎంతో కోలాహలంగా ప్రారంభమైంది.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ) మంగళవారం ఉదయం మచిలీపట్నం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆర్డీవో కార్యాలయంలో 10-45 నిమిషాల సమయంలో రిటర్నింగ్ అధికారిణి ఎం.వాణికు నామినేషన్ పత్రాలు అందజేశారు. ముందుగా ఉదయం 9 గంటల సమయంలో కోనేరు సెంటర్ లో గల శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో తమ కుటుంబసభ్యులుతో పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు )ప్రత్యేకపూజలు చేశారు. ఆయన తన నివాసం నుంచి ఎన్నికల ప్రచార వాహనంపై తన తండ్రి మాజీ మంత్రి, స్థానిక శాసనసబులు, కృష్ణాజిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నాని ), వైఎస్సార్ సి పి శ్రేణులు, కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ జనసందోహంతో, భారీ బైక్ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్కు చేరుకున్నారు ఈ సందర్భంగా న్యాయవాదులు కలిపి రిటర్నింగ్ ఆఫీసర్కు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారునామినేషన్ దాఖలు కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మచిలీపట్నం శాసనసభ్యులు కృష్ణ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని వెంకట్రామయ్య (నానీ) దంపతులు, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ , మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, రాష్ట్ర గిడ్డంగుల శాఖ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్ నాయుడు, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ గాడెల్లి డేవిడ్, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మాజీ డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవితా తామస్ నోబుల్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు పల్లపోతు అంకబాబు, పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు అంకరాజు వార్డు ఇంచార్జిలు, వివిధ గ్రామాల సర్పంచులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మశాలీయుల అభివృద్ధికి సహకరిస్తా

### ఎన్డీఏ పశ్చిమ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి హామీ



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23: (వార్తా ప్రభ ప్రతినిధి)** పద్మశాలీయుల అభివృద్ధికి తన సహాయ సహకారాలు అందజేస్తానని పశ్చిమ నియోజకవర్గం ఎన్డీఏ బిజెపి అభ్యర్థి వై. సుజనా చౌదరి హామీ ఇచ్చారు. మంగళవారం విద్యాధరపురం ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని ఎస్ కన్వెన్షన్ లో పద్మశాలియ సంఘం నాయకులు దివి మురళీకృష్ణ అధ్యక్షతన అవ్వారు శ్రీనివాసరావు (బుల్లబ్బాయి) సారధ్యంలో జరిగిన పద్మశాలీయుల ఆత్మీయ సమావేశంలో సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనను పద్మశాలీయ నాయకులు ఘనంగా సత్కరించారు. పద్మశాలీయుల సమస్యలను సుజనా చౌదరికి వివరించారు. ఈ సమావేశంలో సుజనా చౌదరి మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పద్మశాలీయులకు అర్హమైన పథకాలు అమలు చేయడానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే పద్మశాలీయుల విద్యార్థులు పై చదువులు చదివేందుకు తోడ్పాటును అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి భాస్కరరావు, నాయకులు యంగల లక్ష్మి కోటేశ్వరరావు , ఎస్.బి ప్రసాద్, నీలి ప్రసాద్, కేశనం భావన్నారాయణ, మంద్ర శ్రీనివాసరావు, జింక నారాయణ, జొన్నాదుల సాంబశివరావు, గుండారపు హరిబాబు, కొల్లి సాంబశివరావు, కారంపూడి సత్యనారాయణ, వెనిగళ్ళ రవి, మాచర్ల శ్రీనివాసరావు, చల్లపల్లి వెంకటరావు, దేవులపల్లి శ్రీను రావు, రాచబత్తుల దినేష్, ఎం సత్యసాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాసాని నామినేషన్ కు కార్పొరేటర్ రాగం ఆధ్వర్యం లో భారీ ర్యాలీ



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (వార్తాప్రభ):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.తరుపున పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోగల తారానగర్ "శ్రీశ్రీశ్రీ తుల్జభవాని" అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే అరెకె పూడి గాంధీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళా నాయకురాళు , బస్తీ కమిటీ అధ్యక్షులు,బూత్ కమిటీ మెంబర్లు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ ఎత్తున కార్ ర్యాలీ గా శేరిలింగంపల్లి లోగల తుల్జభవాని ఆలయంలో నుండి బయలుదేరి నెహ్రు ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వరకు వెళ్లారు. అక్కడి నుండి మాజీ మంత్రి కేటీఆర్ రోడ్ షో లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి



గాంధీ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ లతో పాటు మాజీ మంత్రి సభిత ఇంద్ర రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి,వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,పరిగి మాజీ ఎమ్మెల్యే మహేవశ్వర్ రెడ్డి,శాసనమండలి సభ్యురాలు సురభి వాణి దేవి,ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా,శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు,అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు,సీనియర్ నాయకులు,వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు,కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కనిగిరి టిడిపిలో కొనసాగుతున్న వలసల జోరు



**కనిగిరి ఏప్రిల్ 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కు సన్నిహితులు జంగాలపల్లి గ్రామానికి చెందిన బొడ్డు వెంకటేశ్వరరావు, మానం రంజిత్ కుమార్ సారధ్యంలో కనిగిరి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. బొడ్డు వినోద్, చెనికల ప్రభాకర్, బొడ్డు దానమయ్య, పాముల సుధాకర్, నాగం నాగరాజు లను డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, మాలకొండయ్య (పెద్దాయన) మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్ బ్రదర్స్ పాల్గొన్నారు. బుధవారము జరిగే నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు.

## ఎన్డీయే గెలుపు కోసం నిరంతర శ్రామికునిలా కృషి చేస్తున్న యేదుపాటి రామయ్య



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమలో సుజనా విజయం కోసం టీడీపీ మాజీ కార్పొరేటర్, 41,42 డివిజన్ల క్లస్టర్ ఇన్ చార్జ్ యేదుపాటి రామయ్య అలుపెరుగని ప్రచారం చేస్తున్నారు. విజయవాడ ఎంపీగా కేశినేని చిన్ని కోసంతోపాటు పశ్చిమలో సుజనాను గెలిపించాలంటూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. 42వ డివిజన్ లో మంగళవారం రామయ్య, ఇతర నేతలు ఇంటింటికీ తిరిగి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రామయ్య వెంట డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, ముదిగొండ శివ ప్రసాద్, బూత్ ఇన్ చార్జ్ లు నెలకుర్తి వెంకటరావు, అన్నాబత్తిన శ్రీనివాస్, మైనంపాటి రమేష్, కాశీ, పత్చవ మల్లికార్జున, వెంకట్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి ల పై అక్రమ కేసులు పెట్టిన ముఖ్యమంత్రికి బుద్ధి చెప్పాలి - గుంజ నరసయ్య



**జగ్గయ్యపేట ఏప్రిల్ 23 (వార్తప్రభ)**బీసీలపై అక్రమ కేసులు పెట్టిన ముఖ్యమంత్రికి వైయస్ఆర్సీపీ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పాలని తెలుగుదేశం పార్టీ వడ్డెర సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు గుంజా నరసయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు. విజయవాడలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర సమయంలో రాళ్ల దాడి కేసులో అన్యాయంగా బీసీలకు చెందిన వడ్డెర కుల యువకులను ఇరికించారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరని, ముఖ్యమంత్రి సింపతి కోసం గతంలో కోడి కత్తి డ్రామాలు ఆడారని. ఇప్పుడు గులకరాయి డ్రామాలు ఆడుతున్నారని. గత ఎన్నికల ముందు కోడి కత్తి డ్రామాలో ఎస్సీ కులానికి చెందిన యువకుడిని సుమారు ఐదేళ్లపాటు జైలు నుండి బయటకు రాకుండా అనేక ఇబ్బందులకు గురి చేశారని. ఇప్పుడు అదే తరహాలో విజయవాడకు చెందిన వడ్డెర యువకులను గులకరాయి డ్రామా కేసులో అన్యాయంగా ఇరికించారని. బీసీలు బ్యాక్ బోన్ అంటూనే. బీసీల వెన్ను విరిచే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని. గతంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అనేక మందికి సబ్సిడీపై లోన్లు మంజూరు చేశారని. కానీ ప్రస్తుత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఎత్తేసి బీసీలకు తీరని అన్యాయం చేసిందని. ఇలాంటి ముఖ్యమంత్రి కి వైయస్ఆర్సీపీ పార్టీకి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని జిల్లా వడ్డెర సాధికార సమితి అధ్యక్షుడు గుంజా నరసయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వారి కోడలు ప్రచారం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 23 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు మాణిక్ ఆద్వర్యం లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోడలు కొండా రిషిక రెడ్డి తో పాటు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఇంటింటి ప్రచారం చేశారు,ప్రచారం భాగంగా ఆమె మాట్లాడుతూ మరోసారి దేశం లో మోడీ రావాలి అని, అందరు నరేంద్ర మోడీకి అండగా నిలవాలి అని,కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు రాఘవేంద్రరావు,నాగులు గౌడ్ మాణిక్ రావు. గుండె గణేష్ ముదిరాజ్,రాము,వినోద్ యాదవ్ ,బాబు ముదిరాజ్, నరసింహ,శివ,లక్ష్మణ్, మొదలగు వారు పాల్గొన్నారు



# తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సుజనా చౌదరి తనయుడు కార్తీక్ కు స్థానికుల మొర

అన్ని సమస్యలకూ మా తండ్రి గెలుపుతోనే పరిష్కారం–కార్తీక్





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఫైజరు పేటలో తండ్రి సుజనా చౌదరి కోసం తనయుడు కార్తీక్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓవైపు తండ్రి, మరోవైపు తనయుడు, ఇంకోవైపు సోదరి... విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి సుజనా కుటుంబం సుడిగాలి ప్రచారం చేస్తోంది. మంగళవారం సుజనా తనయుడు కార్తీక్ 49వ డివిజన్ లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను కార్తీక్ కు మొరపెట్టుకున్నారు.ఫైజరు పేట, వందనం వారి వీధి, చర్చి వీధి, జేమ్స్ వీధి, పెద్దరాజు వీధి, ట్యాంక్ రోడ్డు,పరిసర ప్రాంతాలలో కార్తీక్ ప్రచారం చేశారు. ఫైజ ర్డ్ పేట, కొండ ప్రాంతాల్లో తాగు నీటి సమస్య అధికంగా ఉందని అక్కడి ప్రజలు కార్తీక్ కు చెప్పుకున్నారు. తన తండ్రిని గెలిపిస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తారని, బీజేపీని గెలిపించండి అంటూ ప్రజలను కార్తీక్ కోరారు. ప్రచారంలో కార్తీక్ వెంట 49వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు బడుగు వెంకన్న, కార్యదర్శి లంకా శ్రీను, నాయకులు కత్తి డేవిడ్, సరిపల్లి అశోక్, యువకులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

# వలిగొండలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్




**వలిగొండ:ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణం లో వినియోగించుకునే విధంగా భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ పోలీస్ కవాతు నిర్వహించామని చౌటుప్పల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.వలిగొండ మండల కేంద్రంలోని మంగళవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెంట్రల్ పోలీస్ ఫోర్స్, పారామిలిటరీ బలకాలు స్థానిక పోలీస్ సిబ్బంది కలిసి ఫ్లాగ్ మార్చ్ పోలీస్ కవాతును నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు భంగం కలవకుండా పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు ప్రాణాలికతో క్రిటికల్ పోలీస్ స్టేషన్లో కట్టుదిట్టమైన బందోబస్తుకు అవసరమైన సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే సెంటర్ పోలీస్ షార్ట్స్, స్థానిక పోలీస్ సిబ్బంది కలిసి షాగ్ మార్చ్ పోలీస్ కవాతును నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా, ఎలాంటి ప్రలోభాలకు లోని కాకుండా నచ్చిన వ్యక్తికి ఓటు వేసే ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రతిష్టాపమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ వారిగా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించడం ప్రశాంత వాతావరణన్ని భంగం కలిగించే నేరచరితులను బైండోవర్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,స్థానిక ఎస్సై మహేందర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మైలవరం నియోజకవర్గ ఎన్డీఏ బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి వసంత కృష్ణ ప్రసాదు..



**రెడ్డిగూడెం ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం గ్రామ ప్రధాన వీదుల్లో ప్రచారరథం పై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ మరోసారి మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించండి ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న నాకు, యంపి గా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ కి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ముందుకు సాగారు.గ్రామానికి చెందిన గోళ్ళ పద్మారావు అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా పరామర్శించారు.ప్రచార రథం పై నుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే వసంత గారికి మహిళలు హరతులు పట్టి అశీర్వదించగా యువత బైక్ ర్యాలీ గా ముందుకు సాగారు బాణాసంచా పేల్చుతూ డిజెలతో ముందుకు సాగారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజధాని లేకుండా చేసిన బీజేపీ, వైసీపీని ఓడించండి

నోట్లతో ఓట్లు కొనుగోలు చేయాలని కుట్రలను తిప్పికొట్టండి

ప్రజల గొంతుక అసెంబ్లీలో వినిపించేందుకు కమ్యూనిస్టులను గెలిపించండి

కమ్యూనిస్టుల పాలనలోనే పశ్చిమ అభివృద్ధి

కొండలపైన ఇళ్లకు బూస్టర్ల ద్వారా నీరు అందించాం

నేడు మేయర్ డివిజన్‌లోనే తాగునీటికి అల్లాడుతున్న జనం

సీపీఐ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు






**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన బీజేపీ, వైసీపీలకు ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇవాళ మన రాష్ట్ర రాజధాన ఏదీ అని అంటే చెప్పుకోలని దుస్థితికి తీసుకువచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. జి.కోటేశ్వరరావు మంగళవారం 46వ డివిజనులోని జెండాచెట్టు వీధి, జోసఫ్ వీధి, షరీఫ్ వీధి, ఏసురత్నం వీధి, దేవయ్యవీధి, రామారావు వీధి, ఎస్‌డీఏ చర్చి వీధి, గురుస్వామి వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి స్థానిక సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, వాటి ఫలితంగా ప్రతి కుటుంబంపై పడుతున్న అదనపు భారాలను వివరించారు. చట్టసభల్లో ప్రజల గొంతుకను వినిపించేందుకు, పన్నుల భారం లేనటువంటి, అవినీతి రహిత పాలన కోసం కమ్యూనిస్టులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రజలు కూడా గతంలో కమ్యూనిస్టు పార్టీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు చేసిన సేవలను, నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తుచేసుకుని, ఎర్రజెండా పార్టీకి అండగా ఉంటామని చెబుతున్నారు.

ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ కమ్యూనిస్టుల పాలనలోనే పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, కొండ ప్రాంతాల్లో మెట్లు, సైడు కాలువలు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించామని తెలిపారు. గతంలో ఇక్కడ ప్రజలకు సీపీఐ కార్పొరేటర్ తాజ్‌నోత్‌దాస్ అద్భుత సేవలు అందించారని గుర్తుచేశారు. కొండ ప్రాంతాల్లో పైభాగాన నివాసం ఉంటున్న ప్రజలకు కూడా బూస్టర్ల ద్వారా తాగునీటిని పుష్కలంగా సరఫరా చేశామని తెలిపారు. నేడు స్వయంగా మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 42వ డివిజనులో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. రెండు నెలల కిందట తాము వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆందోళన చేసినా పాలకవర్గం పట్టించుకోకపోవడం వల్లే నేడు కృష్ణమ్మ పక్కనే ఉన్నా ప్రజలు తాగునీటి కోసం అల్లాడాల్సిన దుస్థితి ఏర్పడిరదన్నారు. ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నవారిని, వలస వచ్చి కోట్లు కుమ్మరించి ఓట్లు కొనుగోలు చేయాలని ప్రయత్నించే అభ్యర్థులను ప్రజలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారానికి పోటాలు సాగించే కమ్యూనిస్టులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే కొండ ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని కోటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ కార్పొరేటర్ డీవీ. రమణాబాబు, నేతలు కె.శివ కుమార్, షేక్. నజీర్, కే. వెంకటేశ్వరరావు, మీరావలీ, లంక గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పి సి సి ప్రచారదళ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పోతిన కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను పట్టించుకోని రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులు

ఆనాడు రాష్ట్రంలోనే కాకుండా కేంద్రంలో కూడా తన ఉనికిని చాటుకున్న మరుపిళ్ల చిట్టి

కేంద్ర కాంగ్రెస్ కార్యాలయం నేడు వెల వెల

విజయవాడ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షుక్ష్బావస్థలో కునారిల్లితున్న వైనం

మనోవేదనకు గురైన పోతిన వెంకటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను విస్మరించారని రాష్ట్రంలో నగరంలో ఉన్న కరుడుగట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోకుండా ఒంటెద్దు పోకడలు నిరసిస్తూ పోతిన ఇలాంటి పరిస్థితుల్లో రాజీనామా చేయడం జరిగింది. గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కనీసం పరామర్శ కరువైంది. ఆనాడు పార్టీ కోసం పాటుపడిన సీనియర్ నేతలు అజ్ఞాతవాసంలో వున్నారు అలాంటి వారిని సైతం గుర్తు పెట్టుకుని పశ్చిమ ఎన్డీయే కూటమి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి పరామర్శ ప్రభావం,..మంతనాలు చింతకాయలు మూడురోజుల్లో పండాయనే చెప్పాలి.పోతిన రాజీనామా లేఖ యధాతథంగా....... షర్మిలరెడ్డి కి,అధ్యక్షురాలు,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అంధ్రప్రదేశ్.నమస్కారం . కాంగ్రెస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాను.యాభై సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సుశిక్షితుడైన కార్యకర్తగా, నాయకుడిగా రాష్ట్రఅధ్యక్షులు వారు ఏ పని అప్పగించినా ఎక్కడ రాజీ పడకుండా అనేక కష్ట నష్టాలుఎదుర్కొంటూ పార్టీ ప్రతిష్ఠ కోసం, కార్యకర్తల శ్రేయస్సు కోసం నావంతు కృషి చేస్తూ పార్టీలో కొనసాగాను. కానీ గడిచిన కొంతకాలంగా పార్టీకి పూర్తి విధేయులైన వారిని అడుగడునా అవమానపరుస్తున్నారు. మాలాంటి నిజమైన, నిబద్ధత, క్రమశిక్షణ గలనాయకులు, కార్యకర్తలను విస్మరిస్తూ, మాలాంటి వాళ్ళ అవసరం పార్టీకి లేదనిభావిస్తున్నాను.కావున చాలా మనస్తాపానికి గురై కాంగ్రెస్ పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామాచేస్తున్నాను. దయచేసి ఆమోదించగలరు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సామాన్యుడికి విలువలేదు

స్వతంత్ర అభ్యర్థిని అరుణకుమారి



**విజయవాడ రూరల్ ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పార్టీ పుట్టినప్పటినుంచి పనిచేస్తున్నానని ఆ పార్టీలో దళితులకు స్థానం లేకుండా చేస్తున్నారని స్వతంత్ర అభ్యర్థిని అరుణకుమారి అన్నారు. మంగళవారం నాడు రామవరపాడు నుంచి ర్యాలీగా వెళ్లి ఇండిపెండెంట్ అభ్యర్థినిగా గన్నవరం తహసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న వారికి విలువలు లేవని కొత్తవారిని చేర్చుకొని పాతవారిని బయటికి పంపిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం జగన్ ముఖ్యమంత్రి అవ్వాలని ఆనాడు ఎన్నో కష్టాలను ఎదుర్కొని ముఖ్యమంత్రిని చేసిన తర్వాత ఆ పార్టీలో దళితులకు గౌరవం లేదని ఆమె అన్నారు విస్తృతంగా కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారాన్ని చేస్తున్నారు ఈ ప్రచార కార్యక్రమంలో పత్తిపాటి శివశంకర్, సత్యనారాయణ, సాంబశివరావు సుజాత, పాల ఆంటీ తదితరులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తు కోసం టిడిపిని గెలిపించుకుందాం



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తరాష్ట్రంలో బంగారు భవిష్యత్తు తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే అన్నారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర యువత భవిష్యత్తు కోసం ఎమ్మిగనూరు నియోజకవర్గం ఉమ్మడి తెదేపా అభ్యర్థి బివి జయనాగేశ్వర్ రెడ్డిని గెలిపించాలని తెదేపా నందవరం మండలం ముగతి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్, కోరారు. భార్గవ్ యాదవ్,శుక్రవారం బిసి కాలనీలో ఇంటింటికి తిరుగుతూ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు సంయుక్తంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకురుతుందని, బివిని అత్యధిక మెజార్టీతోగెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో కొండారెడ్డి, దస్తగిరి, శీను, వెంకటేష్, తాయన్న, కడబురి,నరసన్న, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే నెల 1న ఇంటి వద్దనే ఫించన్ ఇవ్వాలి

వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీల్లేదు

సర్వే పల్లిలో దొరికిన 4500 మద్యం సీసాల ఘటనపై విచారణ జరిపి లిక్కర్ డాన్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయాలి

ఈసీకి వర్ల రామయ్య ఫిర్యాదు



**వెలగపూడి, : ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వచ్చే నెల ఒకటవ తేదీనే ఇంటి వద్దకే వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఫించన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఈసీని కోరారు. వెలగపూడిలోని సచివాలయంలో ఈసీ ముకేశ్ కుమార్ మీనాను కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లను సంక్షేమ పథకాల అమలు బాధ్యత నుంచి తప్పించిందన్న వంకతో ఫించన్లు ఇంటివద్దకే అందించకుండా వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. ఫించన్లు సకాలనికి ఇవ్వకుండా వృద్ధులను ఎండకు తిప్పి ఇబ్బందులకు గురి చేసి 31 మంది వృద్ధుల్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. వచ్చే నెల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా 1 తీదీనే ఇంటి వద్దకే ఫించన్లు అందించేలా చర్యలు చేపట్టాలని ఈసీని కోరాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ అంశంపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాస్తాం. ఇప్పటికే మా నాయకుడు చంద్రబాబు నాయుడు చీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాశారని వర్ల రామయ్య తెలిపారు. వైసీపీకి చెందిన రామాల మన్విత్ కృష్ణారెడ్డి అనే వ్యక్తి టీడీపీ లోగో, చంద్రబాబు పోటోలు పెట్టుకుని టీడీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తే ఎస్సీలు, మైనార్టీల సంగతి చూస్తామంటూ టీడీపీపై ఆ వర్గాల్లో ద్వేషం పెంచేలా ప్రచారం చేస్తున్నాడు. ఇతనిపై గతంలో సీఐడీ అడిషనల్ డీజీపీకి ఫిర్యాదు చేసినా ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. ఇతినిని వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని కోరాం. జగన్ దొంగదారిన, దొడ్డిదారిన అధికారం నిలబెట్టుకోవాలన్న ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నేతలు వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామాలు చేయించి ప్రచారానికి, పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టాలని కుట్ర పన్నారు. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఎలక్షన్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీల్లేదు, వారు ఓటర్లను ప్రభావితం చేస్తారని ఆధారాలతో సహా ఈసీకి ఫిర్యాదు చేశాం. పోస్టల్ బ్యాలెట్ పై ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరాం. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మంత్రి కాకాణి గోవర్ధర్ రెడ్డి స్నేహితుని చేపల చెరువు దగ్గర 4,500 మద్యం సీసాలు పోలీసులకు దొరికాయి. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి కాకాణిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరాం. వైసీపీ అధినేత జగన్ దగ్గర నుంచి ఆ పార్టీ నేతలంతా ఏదొక నేరాలు చేసి కేసుల్లో ఇరుక్కున్నారు. ఇలాంటి నేరస్తులు రాష్ట్ర ప్రజలకు అవసరమా? వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఎన్డీయే కూటమిని గెలిపేంచేందుకు సిద్దంగా ఉన్నారు. దొడ్డిదారిన అధికారంలోకి రావాలన్న ముఖ్యమంత్రి జగన్ దింపుడు కళ్లెం ఆశలు కట్టిపెట్టి న్యాయబద్దంగా, ధర్మబద్దంగా ఎన్నికలు ఎదుర్కోవాలని వర్ల రామయ్య అన్నారు. ఈసీని కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, బీజేపీ నేత ఆర్డీ విల్సన్, జనసేన నేత శివశంకర్, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గుణపాటి పాలెం, గునపాడు గ్రామాల నుంచి 200 కుటుంబాలు టీడీపీలో చేరిక...

**తిరుపతి జిల్లా చిట్టమూరు ఏప్రిల్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు గారి సూచనల మేరకు, గుణపాటిపాలెం పంచాయితీ నందు దువ్వూరు మధురెడ్డి ఆధ్వర్యంలో 200 కుటుంబాల వైసిపీ వారిని, గుణపాటిపాలెం మాజీ సర్పంచ్, మరియు గుణపాడు వార్డ్ మెంబర్ కి కండువా కప్పి టిడిపి లోకి ఆహ్వానించినా తిరుపతి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు గారితో కలిపి కండువా కప్పి టిడిపి లోకి ఆహ్వానించిన సునీల్ కుమార్. వారితో పాటు వైసిపీ విడి టిడిపిలోకి వచ్చిన ముఖ్య నాయకులు అయినా హరి రెడ్డి, వెంకురెడ్డి, పనీందర్ రెడ్డి, రామభద్ర రెడ్డి, రమణమ్మ, ఎల్లంటి శ్రీనివాసులు, ఎల్లంటి చంటయ్య, ఎల్లంటి రామయ్య బత్తలా, మనోహర్, తుపలి కళ్యాణ్, తదితరులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా గ్రామాన్ని ప్రచారం లో భాగంగా విచ్చేసిన వరప్రసాద్ రావును, పాశం సునీల్ కుమార్ కి స్థానిక నాయకులు నరమాల మోహనయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, అంకబాబు, హరి, సుబ్రహ్మణ్యం ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో కనుమూరు హరిచంద్ర రెడ్డి, దువ్వూరు మస్తాన్ రెడ్డి, వేదనపర్తి రాజగోపాల్ రెడ్డి, దసరద రామిరెడ్డి, శివకోటరెడ్డి, శ్రీధర్ రెడ్డి, తీగల సురేష్ బాబు, మోహన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, గిరి నాయుడు, గుండుబోయినా కస్తూరయ్య, రాజేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రషీద్, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, బాబు రెడ్డి, నాగార్జున, సుబ్రహ్మణ్యం ఆచారి, శీనయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# అట్టహాసంగా అయితా బత్తుల సుభాషిణి నామినేషన్



**అమలాపురం,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న అయితా బత్తుల సుభాషిణి మంగళవారం నామినేషన్ వేశారు.తొలుత స్థానిక గడియార స్తంభం సెంటర్ వద్ద ఉన్న శ్రీ గణపతి ఆలయం వద్ద అభ్యర్థిని సుభాషిణి శ్రీ గణపతికి ప్రత్యేక పూజలు చేసారు.మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. అక్కడ నుండి మెయిన్ రోడ్డు మీదుగా పాదయాత్రగా నల్ల వంతెన వద్దకు చేరి అక్కడ ఉన్న డా.బి ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఆర్ డి ఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసారు. భారీ బాణా సంచా కాల్పులుతో, తీన్మార్ ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి జంగా గౌతమ్,చీకట్ల అబ్బాయి,వడ్డి నాగేశ్వరరావు, కుడుపూడి శ్రీనివాసరావు, ధోనిపాటి విజయలక్ష్మి,పోలిశెట్టి హరిబాబు, వంటెద్దు బాబీ,సాధనాల సత్యనారాయణ, మొల్లేటి వెంకటేశ్వరరావు, జున్నూరి సుబ్బారావు,అర్లపల్లి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# 39వ డివిజన్ లో కొండబాబు ప్రచారం



**కాకినాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వనమాడి కొండబాబు ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు పైడా కృష్ణమోహన్, తెలుగుదేశం,జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక 39వ డివిజన్ నందు పర్యటించి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా కొండబాబు పైడా కృష్ణమోహన్ లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని కోరారు. కాకినాడ సిటీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందించాలని కొండబాబు కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడు వీరు, నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ సూర్య దీపిక, కొండమూడి సత్యనారాయణ, జనసేన నాయకులు ఆకుల శ్రీనివాస్, సంగిశెట్టి అశోక్, అరిపిరాల శ్రీనివాస్ హరి, వానపల్లి హరి, కాజా, శంకర్, అనిల్, సతీష్, అశోక్, సుజాత,దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పడువంగా రామప్ప తాత రథోత్సవం..

● భారీ జనసంద్రం మధ్య ఊరేగించిన రథోత్సవం



**ఎమ్మిగనూరు,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** మంత్రాలయం మండల పరిధిలోని వి తిమ్మాపురం గ్రామంలో వెలిసిన రామప్ప తాత రథోత్సవం కన్నుల పడవంగా కొనసాగింది. ముఖ్య అతిధులుగా వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై. ప్రదీప్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంపయ్య పున్నమి సందర్భంగా గ్రామంలో వెలిసిన శ్రీ రామప్ప తాత రథోత్సవంనికి వివిధ గ్రామాలకు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామప్ప తాతకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ వీరారెడ్డి మాట్లాడుతూ, శ్రీ రామప్ప తాత వంశస్తులు ఇంటి దగ్గర నుండి భారీగా భక్తాదులు భజనతో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రథోత్సవం కన్నులు పడవంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు, గొర్రెల పరుశురాముడు, పాండురంగడు, రమేష్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల కోసం కూకట్‌పల్లిలో అతి పెద్ద ఎక్వటన్నల్ ఎగ్జిబిషన్, స్కూబో డైవింగ్...





**కూకట్ పల్లి, ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** కూకట్ పల్లి మెట్రో వై జంక్షన్ హుడా ట్రక్ పార్కింగ్ గ్రౌండ్ లో అతి పెద్ద ఫెరానా చాప ముక ద్వారం ఫీట్లు 20x80 సైజుతో ఏర్పాటు చేశారు. ఇప్పుడు ముఖ్యంగా భారతదేశంలోనే అతి పెద్ద ఎక్వటన్నల్ లో 600ల రకాల చాపలు ఏర్పాటు చేయడం, అంతే కాకుండా మొట్ట మొదచి సారిగి దేశంలో స్కూబ్ డైవింగ్ ప్రదర్శనను ఇందులో అందుబాటులోకి తీసుకు రావడం,ఈ స్కూవ డైవింగ్ విదేశాలలో అది కూడా సముద్రంలో జరిగే ఈ విన్యాసం దేశంలో మొదటి సారిగా కూకట్ పల్లి ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీన్ని ప్రత్యేకంగా భూమిపై ఈ కళను ప్రదర్శించే విధంగా ప్రత్యేక ఎక్వటన్నల్ను తయారు చేయించారు. స్కూబ్ డైవింగ్లో లో ఆరితేరిన ఆడ, మగ వారు ప్రదర్శనలో పాల్గొని కనువిందు చేయనున్నారు. అంతే కాకుండా ఇందులో అన్ని రాష్ట్రాలకు చెందిన హాండి క్రాఫ్ట్, పర్నిచర్, ఇమిటేషన్ జ్యువెల్లరి, రాజస్థాన్ క్రాఫ్ట్స్, ఫుడ్ కోర్ట్స్, చాట్ బండార్, వంటి 300 స్టాల్స్ ఇందులో ప్రత్యేకత. కుటుంబ సమేతంగా ఆనందించేందుకు ఇటాలియన్ పార్క్ చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు ఇందులో ఆనందించే విధంగా ఏర్పాటు చేసారు.

# ఆపదొస్తే ఆదుకునే వ్యక్తి పిలిస్తే పలికే వ్యక్తి వంశీ అన్న సర్పంచ్ సరిపల్లి కమల కిరణ్



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** మే 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఏప్రిల్ 25 వ తారీఖున నామినేషన్ వేయనున్న గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ నామినేషన్ వేయుచున్నారు కావునా గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విశేషంగా ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనాలని అలాగే రాబోయే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో బాపులపాడు గ్రామం నుంచి అత్యధిక మెజారిటీని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,అందరికీ అత్యంత చేరువుగా ఉంటూ ఆపదొస్తే ఆదుకునే వ్యక్తి అత్యంత సన్నిహితులు పిలిస్తే పలికే వ్యక్తి అయిన వల్లభనేని వంశీ మోహన్ కు అందించేల మనమందరం కృషి చెయ్యాలని అలాగే సంక్షేమ రథసారథి ప్రజానాయకుడు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి మనమందరం అలుపెరుగని కృషి చేయడానికి ముందుకు వచ్చి ఈ నామినేషన్ ప్రక్రియలో భారీ ర్యాలీగా హనుమాన్ జంక్షన్ నుండి గన్నవరం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేసి "గన్నవరం గడ్డ వంశి అడ్డా" అని నిరూపించడానికి చేయి చేయి కలుపుదాం మన జెండా రెపరెపలాడేలా చేద్దాం అని గ్రామ ప్రజలను వైఎస్ఆర్సిపి అభిమానులకు, కార్యకర్తలకు నాయకులకు వంశి అన్న అభిమానులకు మనస్ఫూర్తిగా పత్రికా ముఖంగా కోరుచున్నామని బాపులపాడు గ్రామ సర్పంచ్ సరిపల్లి కమలా బాయ్ , వైఎస్ఆర్సిపి కృష్ణాజిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కొమరవల్లి కిరణ్ మూర్తి దంపతులు కోరారు.

# అందరికి అందుబాటులో వుంటా మీ సమస్య పరిష్కరిస్తా కాగిత



**కృత్తివెన్ను,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** సోమవారం నామినేషన్ ప్రక్రియ పూర్తిచేసుకున్న అనంతరం మంగళవారం మొదటిసారిగా మాట్లాం గ్రామంలో ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ శ్రేణితో కలిసి మాట్లం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ కృత్తివెన్ను మండలంలో రైతులు ఎక్కువ శాతం ఆక్వాకల్చర్ పై ఆధారపడి జీవనం సాగిస్తారు అని వారి కి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా కరెంట్ సబ్సిడీ ఉండేదని అధికారులకు వచ్చిన వైసిపి ఆ సబ్సిడీని ఎత్తివేయటమే కాకుండా మేతల రేట్లు అధికంగా పెరిగాయని వీటివల్ల ఆక్వా రైతుల నష్టపోయారని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ఆక్వా రైతులకు కరెంటు యూనిట్ కేవలం 1:50/- కే సబ్సిడీ ఇచ్చి ఆక్వా రైతులు ఆదుకుంటామని ఇదే విషయం తమ మేనిఫెస్టోవా లో కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా గ్రామంలో మహిళలు అధిక శాతం సమస్య లును నా దృష్టికి తీసుకువచ్చిన ముఖ్య సమస్య తాగునీరు అని, ఈ తాగునీటి సమస్యను తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మండలం టీడీపీ అధ్యక్షులు ఒడుగు తులసి రావు ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య సారది నేక్కంటి భాస్కర్ సూరగని బ్రహం పాశం నాగమల్లేశ్వరవు చేన్నకేసువా జన సైనికులు, బిజెపి కార్యకర్తలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

● మంగళవారం నామినేషన్ దాఖలు చేసిన ముగ్గురు అభ్యర్థులు




ఓర్సు రామారావు (జై భారత్ నేషనల్ పార్టీ)




నూనె సుధీర్ కుమార్ రెడ్డి (ఇండిపెండెంట్




చింతపల్లి దాస్ (ఇండిపెండెంట్ )

**మైలవరం,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే అభ్యర్థులుగా జై భారత్ నేషనల్ పార్టీ నుంచి ఒకరు, ఇద్దరు స్వతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులు మంగళవారం నామినేషన్లు వేశారు.ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం చెర్వు మాధవరం గ్రామానికి చెందిన ఓర్సు రామారావు జై భారత్ నేషనల్ పార్టీ నుంచి,అలాగే రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన నూనె సుధీర్ కుమార్ రెడ్డి, విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామానికి చెందిన చింతపల్లి దాసు ఇండిపెండెంట్ అభ్యర్థు లుగా నామినేషన్ దాఖలు చేశారు.వీరు మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం-82 నకు సంబందించి రిటర్నింగ్ అధికారి, మైలవరం అసెంబ్లీ నియోజక వర్గ కార్యాలయము-82 నందు రిటర్నింగ్ అధికారి మరియు జాయింట్ కలెక్టరు డా. పి.సంపత్ కుమార్ కి మంగళవారం తమ నామినేషన్ లు దాఖలు చేశారు. వారు తమను బలపరిచిన సభ్యులతో కలిసి ఒక సెట్ నామినేషన్ పత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారికి సమర్పించారు.

# మొవ్వ పశువైద్యశాల ఉద్యోగిని వేధిస్తోన్న సహాయ సంచాలకులు - విచారణకు ఆదేశించిన కలెక్టర్



**పెదన,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** మొవ్వ ఏరియా వెటర్నరీ పశువైద్యశాల ల్యైవ్‌స్టాక్ అసిస్టెంట్(ఎల్ఎస్ఎ)గా పనిచేస్తున్న ఎం.మధురశ్రీ అక్కడ విధులు నిర్వహిస్తోన్న ఎడి ఎం.ఎస్ దివాకర్ తనను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. దీంతో జిల్లా ఆనిమల్ హస్బెండరీ అధికారి డి.శ్రీనివాసరావు గుడ్లవల్లేరు డిడి ని విచారణాధికారిగా నియమించారు. ఆయన విచారణ సమయంలో ఉద్యోగ సంఘ నాయకులు సైతం మధురశ్రీకి మద్దతుగా ఆమెకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రాలు కూడా ఇచ్చారు. ఈ వివాదం నేపధ్యంలో సోమవారం డిహెచ్ఓ డి.శ్రీనివాసరావును మధురశ్రీ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ 2012లో తనకు పక్షవాతం వచ్చిందని అప్పట్నుంచి మూర్చ వస్తోందని దీంతో అనారోగ్య కారణాలతో శెలవు పెడితే ఎడి వేధించేవారన్నారు. అనారోగ్యాన్ని దుర్భాషలాడేవారన్నారు. ఆయన వేధింపులు తాళలేక మంత్రి సీదిరి అప్పలరాజును కలిసి తన అనారోగ్య పరిస్థితి వివరించగా డిప్యుటేషన్ ఆర్డర్ ఇచ్చారన్నారు. కాని ఎడి సదరు డిప్యుటేషన్ ఆర్డర్‌ను సైతం రద్దు చేయించారన్నారు. ఇక అక్కడ నుంచి తనను వేధించడం ఎక్కువయ్యిందన్నారు. పని రాదు, జీతాలు దండగ నెలవారీ మాముళ్లు ఇవ్వాలని వేధించేవారన్నారు. ఆయన వేధింపులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఈనెల 19న విచారణ చేశారన్నారు. అదేరోజు తమ యూనియన్ నాయకులకు విషయం తెలిపితే వారు తనకు మద్దతుగా వచ్చి విచారణాధికారికి వినతిపత్రం అందజేశారన్నారు. యూనియన్ నాయకులు మాత్రం ఉద్యోగిని వేధిస్తోన్న ఎడి పై తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

**కలెక్టర్ ద్వారా తదుపరి చర్యలు : డిహెచ్ఓ**

మధురశ్రీ ఫిర్యాదు మేరకు కలెక్టర్ ఆదేశాలతో విచార జరిపించామని డిహెచ్ఓ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన విచారణ నివేదిక వచ్చిన తర్వాత కలెక్టర్ కు తెలియజేసి తదుపరి చర్యలు చేపడతామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఎటువంటి ఆర్డర్లు లేకుండా ఆమెకు ఇబ్బందులు లేకుండా జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహించేలా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. తదుపరి చర్యలు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉంటాయన్నారు.

# ఘనంగా అవనిగడ్డ లంకమ్మ తల్లి సంబరం..



**అవనిగడ్డ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారి వార్షిక సంబరం ఘనంగా నిర్వహించారు.తెల్లవారుజాము నుండే ఆలయం వద్ద భక్తుల రద్దీ కొనసాగుతోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివచ్చి మ్రొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా రోడ్లన్ని భక్త జనసందోహంతో క్రిక్కిరిశాయి.జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్ రావు దశాబ్దకాలానికి పైగా కొనసాగిస్తున్న ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఈ ఏడాది కొనసాగించారు.ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభించిన ఉచిత మజ్జిగ పంపిణీ అర్ధరాత్రి సమయం వరకు కొనసాగింది.రాయపూడి వేణుగోపాల్ రావు ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ శిబిరంలో ఆయన శ్రేయోభిలాషులు ,జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులు స్వచ్ఛందంగా తరలివచ్చి సేవలందించారు.

# అంగరంగ వైభవంగా నూతన నటి నటులతో క్రాజ్ ఎంటర్టైన్మెంట్ చిత్రం ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** క్రాజ్ ఎంటర్టైన్మెంట్ పతాకం పై మౌనిక సమర్పణలో నూతన నటి నటులతో నిర్మిస్తున్న చిత్రం మంగళవారం విజయవాడ లోని శ్రీ అనుగ్రహ దుర్గా దేవి ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ముహూర్తం షాట్ కు కళా టైగర్ పందిరి కృష్ణ క్లాప్ కొట్టి ప్రారంభించారు. తొలి షాట్ ను కథ, చిత్రనువాదం, దర్శకుడు బాలకృష్ణ మాట్లాడుతూ నూతన నటి నటులతో చిత్రాన్ని తీస్తున్నామన్నారు. పూర్తిగా క్రైమ్, సస్పెన్స్ తో కూడిన చిత్రమని తెలిపారు. అనుగ్రహ దుర్గా దేవి ఆలయంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి చిత్రాన్ని ప్రారంభించామని తెలిపారు. చిత్ర నిర్మాతలు క్రాజ్ ఎన్టర్టైన్మెంట్స్ అన్నారు. నటి నటులు కళాటైగర్ కృష్ణ, కోటి అనుగంటి, అజయ్ నారగాని, రామ్మోహన్, ఖైలీల్, కరీముల్లా, సాంబశివరావు, కృష్ణమోహన్, సుబ్రహ్మణ్యం, సుబ్బారెడ్డి, మున్నా, మున్ని, ఆశా, కుమారి, భావని, నాయుడు, మల్లికాబేగం, ప్రకాష్లు నటిస్తుండగా పి. ఆర్. ఓ.24 ఫ్రేమ్స్ రమేష్ వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.మే నెలలో రెగ్యులర్ షూటింగ్ విజయవాడ పరిసర ప్రాంతాలలో జరుగుతుందని దర్శకుడు బాలకృష్ణ తెలిపారు.

# శ్రీచైతన్య పాఠశాలలో పదవ తరగతి ఫలితాల ప్రభంజనం



**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో విజయ ఢంకా మోగించారు. ప్రతి సంవత్సరం సాధించిన మార్కులను అధిగమిస్తూ, ఈ ఏడాది కూడా మండలంలోని అత్యధిక మార్కులను సాధించి, శ్రీ చైతన్యకు పోటీ ఎవరూ లేరని నిరూపించారు. శ్రీచైతన్య పాఠశాల నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. సాయి యశస్వి - 595, లోహిత -594, ప్రవల్లిక-593 మార్కులు సాధించి, మండలంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. మంగళవారం నాడు విద్యార్థులను పాఠశాలకు ఆహ్వానించి విజయోత్సవ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రాజేష్ విద్యార్థులను అభినందించి మెడల్స్ , మెమొంటోస్ అందజే శారు. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ సభలో ఏజియం పార్థసారథిగారు, డీన్ రహీమ్ గారు, సి బ్యాచ్ ఇన్చార్జి మురళీకృష్ణ గారు, ఏఓ రమణగారు, అకడమిక్ కో ఆర్డినేటర్ వేంకటేశ్వరరావు గారు, అర్ ఐ ఉదయభాస్కర్ గారు, ప్రైమరీ ఇన్చార్జి చినరంగ గారు, ప్రీప్రైమరీ ఇన్చార్జి రత్న గారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాతృభూమికి సేవ చేసే అవకాశం రావడం దైవ నిర్ణయం

● ఆశీర్వదించండి...పశ్చిమ రూపురేఖలు మారుస్తా : సుజనా చౌదరి ● సమస్యలు తెలుసు-అన్నిటినీ పరిష్కరిస్తా ● ప్రచారంలో సుజనాకు బ్రహ్మరథం పట్టిన ముస్లిం మైనారిటీలు ● ఎన్నికల్లో ఆశీర్వదించండి



**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** పశ్చిమ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా అని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కంసాలిపేట నుంచి మహాలక్ష్మి వీధి గంగానమ్మ గుడి నైజాం గేట్ అంబేద్కర్ కాలనీలో 55వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ జావెద్ తో కలిసి సుజనా ప్రచారం చేశారు. వద్ర పోలమాంబ దేవి గంగానమ్మ తల్లి ఆలయంలో పూజలు చేశారు. కొండ ప్రాంత వీధులలో తిరుగుతూ స్థానికులను ఓట్లు అభ్యర్థించారు. పశ్చిమ నియోజకవర్గం అనేక దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతంగా ఉందని, గత పాలకులు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు. నియోజవర్గంలో అనేక సమ-స్యలు ఉన్నాయని, ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీల నిర్మాణం, కొండ ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలు, ప్రత్యేకమైన ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విద్యా వైద్యం అన్ని రకాల సదుపాయాలని కల్పిస్తానని అన్నారు. ? తాను నాన్ లోకల్ అంటూ వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలను పట్టించుకోబోనని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా బిడ్డగా మాతృభూమికి పశ్చిమ నియోజకవర్గానికి సేవ చేయడం దైవ నిర్ణయంగా భావిస్తున్నానన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసినప్పుడే విజయ-వాడ అభివృద్ధికి సహకారం అందించానని గుర్తు చేశారు. వించిపేట నైజాం గేట్ ప్రాంతాలలోని డ్రైన్ల అభివృద్ధి టీడీపీ-బీజేపీ హయాంలోనే జరిగిందన్నారు. జిల్లాలో పుట్టి పెరిగిన తనకి ఇక్కడ అవసరాలు అభివృద్ధిపై అంచనాలు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యేగా సేవ చేసుకునే అవకాశం ప్రజలు ఇస్తే నియోజకవర్గ రూపు రేఖలు మారుస్తానని, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో సుజనాకి రెల్లి సంఘం జేఏసీ నాయకులు భూపతి నంద స్వాగతం పలికారు. వైసీపీ ప్రభుత్వం పారిశుద్ధ కార్మికుల ద్వాక్రా గ్రూపుల పొట్టలు కొట్టిందని రెల్లి కులస్తులకు రావలసిన ఉద్యోగాలకు బ్లాక్ మార్కెట్లో రేట్లు నిర్ణయించి అమ్ముకుంటున్నారని భూపతి విమర్శించారు. రెల్లి కులస్తుల సమస్యలను పరిష్కరిస్తామన్న సుజనా కే తమ మద్దతు అని భూపతి ప్రకటించారు.

**54వ డివిజన్లో ముస్లింల ఘన స్వాగతం..** 54వ డివిజన్ లో టీడీపీ అధ్యక్షుడు సయ్యద్ సలీం తాయుద్దీన్ తో కలిసి పంజా సెంటర్ గాంధీ బొమ్మ ప్రాంతాలలో సుజనా చౌదరి ప్రచారం చేశారు. సుజనాకు మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, షేక్ రషీద్, స్వాగతం పలికారు. ముస్లిం మైనారిటీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు సుజనాకు బ్రహ్మరథం పట్టారు. కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండాలని ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని సుజనా చౌదరి స్పష్టం చేశారు. కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సుజనాకు పంజా సెంటర్ లో గౌర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దాడి అప్పారావు స్వాగతం పలికారు. స్టూడెంట్ యూత్ వింగ్ నాయకులు దాడి మురళీకృష్ణ, స్థానిక యువకులు సుజనాకు మద్దతుగా నిలిచారు. సుజనా వెంట ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్ టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, బీజేపీ నాయకులు పైలా సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము... ఆపై కొడాలిపై విసుర్లు





**గుడివాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము నామినేషన్ దాఖలు చేశారు. రాము నామినేషన్ కార్యక్రమంలో గుడివాడలో ఘనంగా జరిగింది. వేలాది మందితో గుడివాడ పట్టణ ప్రధాన రోడ్లపై రాము భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కొనకల్ల నారాయణరావు, మాజీ కౌన్సిలర్ నెరుసు చింతయ్యలతో కలిసి రిటర్నరింగ్ అధికారికి రాము నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుడివాడ ప్రజల తరపున ఎన్డీఏ బలపర్చిన టీడీపీ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు తెలిపారు. అశేషంగా తరలి వచ్చిన గుడివాడ ప్రజానీకానికి చేతులెత్తి నమస్కరిస్తున్నానన్నారు. తమ విజయం ఈ రోజుతో తేటతెల్లం అయిందన్నారు. గుడివాడ ప్రజల చైతన్యం ఏంటో ఈరోజు ప్రపంచానికి తెలిసిందని తెలిపారు. ఉన్మాది పాలనలో దారుణ పరిస్థితుల్లో గుడివాడ ఉందని వ్యాఖ్యలు చేశారు. రోడ్లు లేవు.. డ్రైన్లు లేవు.. ఉపాధి.. ఉద్యోగాలు లేవు.. కనీసం త్రాగునీరు కూడా లేక ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారన్నారు.

**కొడాలి నానిపై విసుర్లు..** గుడివాడ రోడ్లన్నీ పసుపుమయం అయ్యి.. ప్రజలతో నిండి పోయాయని.. ప్రజల ఆక్రోశాన్ని ఈరోజు బయటపెట్టారని తెలిపారు. మూడు సార్లు అధికారంలో లేను మరో అవకాశం ఇవ్వాలని ప్రజలని అభ్యర్థించి గెలిచారని.. అధికారంలోకి వచ్చాక నమ్మి గెలిపించిన ప్రజలను నట్టేట ముంచారంటూ విమర్శలు గుప్పించారు. "అధికారం వచ్చింది.. మంత్రి అయ్యాడు.. ఎన్నో అవకాశాలు వచ్చినా.. ప్రజల సమస్యలను కనీసం పట్టించుకోలేదు. ఐదేళ్లపాటు దోచుకోవడం.. దాచుకోవడమే లక్ష్యంగా పనిచేశాడు. పౌర సరఫరాల మంత్రిగా ధాన్యం కొనుగోళ్లలో చేసిన అవినీతిని వెలికి తీసి.. టీడీపీ ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటాం. మంత్రి అయిన తర్వాత తన అధికారాన్ని భూ కబ్జాలు, మైనింగ్ మాఫీయాలకే ప్రాధాన్యత ఇచ్చాడు. ప్రజల సమస్యలు అంటే కొడాలి నానికి చిన్న చూపు.. క్యాసినో, జూధా క్రీడలు, గంజాయి అమ్మకాల్లో గుడివాడ ఎంతో అభివృద్ధి చెందింది" అంటూ దుయ్యబట్టారు.

**అదే నా ఆశయం..** గుడివాడను అభివృద్ధి చేసుకోవడమే తన ఆశయమని స్పష్టం చేశారు. గెలిస్తే వెళ్ళిపోతాను అంటున్నారని.. వెళ్లిపోవడానికి గెలవడం ఎందుకు అని రాము ప్రశ్నించారు. గుట్కా నాని కల్లబొళ్ళు మాటలను.. విశ్వసించని ప్రజలు ఈరోజు తన నామినేషన్‌లో వేలాదిగా పాల్గొన్నారని అన్నారు. నేడు వచ్చిన అశేష ప్రజానీకాన్ని చూసిన వారికి ఎవరికైనా.. గుడివాడ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని స్పష్టమవుతుందన్నారు. దుర్మార్గుడు.. నరకాసుడు లాంటి వ్యక్తిపై ప్రజలు తిరుగు బాటు చేస్తున్నారని చెప్పారు. ప్రజలతో కలిసి నడుస్తానని.. కోల్పోయిన 20 ఏళ్ల అభివృద్ధిని 5ఏళ్లలో చూపిస్తానని హామీ ఇచ్చారు. "నా గుడివాడను.. 5 ఏళ్ల తర్వాత చూడండి.. కొత్త గుడివాడను ప్రజలందరికి అందిస్తాను. ర్యాలీ విజయవంతం కావడంతో కుళ్ళుతో ర్యాలీని అడ్డుకునేందుకు గడ్డం గ్యాంగ్ చేయని ప్రయత్నం లేదు. ఆఖరికి పోలీసులతో లాఠీ ఛార్జ చేయించినా ఒక్కరు కూడా వెనకడుగు వెయ్యలేదు" అని వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే.... అభివృద్ధి ప్రతి ప్రాంతంలో జరగాలంటే జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాలి

● 27వరోజు ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం ● గుడ్లవల్లేరు మండలం చంద్రాల, సింగలూరు, విన్నకోట గ్రామాల్లో గడపగడప ప్రచారం.. ● అడుగడుగునా మంగళ హారతులు.. వీధి వీధిన పూల మాలలతో.. ఎమ్మెల్యే నానికు ఘన స్వాగతం పలికిన ప్రజానీకం..





**గుడ్లవల్లేరు,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** ఎమ్మెల్యే కొడాలి నాని ఎన్నికల ప్రచారం 27వ రోజుకు చేరుకుంది. గుడ్లవల్లేరు మండలంలోని చంద్రాల, సింగలూరు, విన్నకోట గ్రామాల్లో ఎమ్మెల్యే కొడాలి నాని మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రాల గ్రామ సెంటర్లో ఎమ్మెల్యే కొడాలి నానికు వైఎస్ఆర్సీపీ శ్రేణులు.. ప్రజానీకం గజ మాలలతో ఘన స్వాగతం పలికారు. సెంటర్లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పార్టీ శ్రేణులు.. స్థానికులతో కలిసి ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధికి.. రాబోయే ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను ప్రజానీకానికి తెలుపుతూ ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాలి.. జగనన్న కావాలన్నారు. సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందాలంటే.. అభివృద్ధి ప్రతి ప్రాంతంలో జరగాలంటే జగన్ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని చంద్రబాబుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారంలో గుడ్లవల్లేరు మండల వైసీపీ అధ్యక్షుడు శాయన రవి, ఎంపీపీ కొడాలి సురేష్, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, సీనియర్ వైసీపీ నాయకులు పాలేటి చంటి, జిల్లా వ్యవసాయ కమిటీ సలహాదారు పెన్నేరు ప్రభాకర్ రావు, యువజన విభాగ అధ్యక్షుడు గుదే రవి, మహిళా విభాగ అధ్యక్షురాలు మరియు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ పడమట సుజాత, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి చిన్ని, మండల బూత్ కన్వీనర్ కోటప్రోలు నాగు, శ్రీ కొండాలమ్మవారి దేవస్థాన కమిటీ చైర్మన్ శేషం గోపి, ఎంపీటీసీలు మెరుగు నాగేంద్రం, ముక్కు సోమేశ్వరరావు, పెనుమాల పూర్ణ కవిత, కొడాలి కన్నమ్మ, ఈడే లక్ష్మి, మండ దిలీప్ కుమార్, సర్పంచులు కాలిశెట్టి అర్జున్ రావు, ముత్యాల సాంబయ్య, గోసాల జ్యోతి, కటికల జ్యోతి, వీర్నాల లక్ష్మణరావు, మేడేపల్లి రవికుమార్, గళ్ళ అక్కయ్య, వైస్ సర్పంచ్ నందం శ్రీనివాసరావు, పోతుల శివనాగులు, జుజ్వరపు రాణి, చంద్రాల, సింగలూరు మరియు విన్నకోట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మగడ్డ కుటుంబ రావు, నిమ్మగడ్డ రత్న బాబ్జి, బెజవాడ వెంకటేష్, ఈడే గోవింద్, పాగోలు సుందర్రావు, మదిరి చంటి, ఆత్మకూరి ప్రభాకర్ రావు, యర్రమనేని చలపతి రావు, కాలిశెట్టి నారాయణ, పోలగాని వెంకటేశ్వరరావు, బెజవాడ ఈశ్వరరావు, బెజవాడ ఫణి, కాలిశెట్టి తేజ, కాలిశెట్టి సురేంద్ర, బోడి సాంబయ్య, శొంఠి శరత్ బాబు, ఫ్రాన్సి, డాక్టర్ బండ శ్యామ్ కుమార్, మాచర్ల పెద్దిరాజు, ఆకురాతి శ్రీనివాసరావు, వుద్దంటి జగదీశ్వరరావు, కోట పైడేశ్వరరావు, వుద్దంటి నాగమల్లేశ్వ రరావు, నందం పూర్ణచంద్రరావు, ఆకురాతి హనుమంతరావు, దోనేపూడి ప్రసాద్, మాచర్ల సిసిందర్రావు, చిలుకోటి తాతయ్య, సిద్ధవరపు మణికుమార్, కొడాలి వరలక్ష్మి, తోట చంద్రకళ, చిలుకోటి మల్లమ్మ, నందం జయలక్ష్మి, నందం మల్లెమ్మ, దోనేపూడి హేమలత, ఆకురాతి వీర రాఘవయ్య, ఆకురాతి వెంకటేశ్వరరావు, శాయన హరి ప్రసాద్, శ్రవణం బుజ్జి, బెజవాడ కొండలు, మానికొండ అర్జున్ రావు, మానికొండ శ్రీనివాసరావు, జనార్ధన స్వామి దేవస్థానం చైర్మన్ శాయన వెంకటరమణ, శీతాల బుజ్జి, ముత్యాల జయరాజు, ఎల్లంకోట గాంధీ, బొల్లవరపు నాని, సిహెచ్ మురళీ, మదిరి కార్తీక్, ఎం.డి. ఇక్బాల్, పైడిపాముల రాజారావు, పెద్దపూడి ఉమామహేశ్వరరావు, బుల్ల పరుశు రాములు, వార్డు మెంబర్లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పుస్తకదినోత్సవము అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ లో వక్తృత్వ పోటీలు.. విజేతలకు బహుమతులు పంపిణీ..

**గుడివాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** మంగళవారం అంతర్జాతీయ పుస్తకదినోత్సవము సందర్భముగా అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జరిగిన కార్యక్రమములో ఈ సంవతరానికి గాను 'యునెస్కో' వారు ఇచ్చిన ముఖ్య అంశము 'రీడ్ యువర్ వే'. ప్రతి విద్యార్థికి తన పుట్టుకతో సహజముగా వచ్చే లక్షణాలలో చదవడము, వ్రాయడము, వినడము, మాట్లాడడము అనేవి వస్తాయి. వీటిల్లో చదవడము అనేది అత్యంత కీలకమైన ప్రక్రియ. విద్యార్థి స్వయంగా చదివి నేర్చుకునే విధంగా ప్రోత్సహిస్తూ, ఉపాధ్యాయుడు విద్యార్థి యొక్క తప్పులను గమనించి తగు విధముగా వారికి తర్ఫీదును ఇవ్వాలని ప్రిన్సిపాల్ డా॥ పి. జె. ఎస్. కుమార్ తెలియచేసారు. ప్రతి వ్యక్తి తాను చదివేటప్పుడు తన మానసిక వికాసమును బట్టి చదువుతారు. ఈ ప్రక్రియను తనంతట తాను చదవడము లేదా నేర్చుకోవడము అంటాము. చదవడము వలన విషయ పరిజ్ఞానము అభివృద్ధిచెంది మానసిక వికాసము జరుగుతుందని తెలిపారు. రీడ్ యువర్ వే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలలో ప్రథమ బహుమతి షేక్ రుక్సానా, సెకండ్ ఎం.బి.ఎ, ద్వితీయ బహుమతి ఎం. శ్రీలక్ష్మి, సెకండ్ ఎం.ఎస్సి కెమిస్ట్రి, తృతీయ బహుమతి జె. వేణు మణికంట, సెకండ్ ఎం.ఎస్సి కెమిస్ట్రి విద్యార్థులు



సాధించారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రెసిడెంట్ ఎల్. రామకృష్ణ ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు మేనేజర్ (రాజమండ్రి) శ్రీ రాబిన్ సన్, ఎం.బి.ఎ విభాగాధిపతి డా॥ ఎం.బి. సువర్చల, గ్రంథాలయ విభాగాధిపతి బి.ఎస్.ఎస్. పద్మజ, బి. సుభాషిణి, అధ్యాపకులు కె. రమా దేవి, వి. నాగేంద్ర కుమార్, కే. హిమ గిరిధర రావు మరియు విధ్యార్దినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్ స్వప్రయోజనాల కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల భవిష్యత్తు తాకట్టు పెట్టాడు : టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్

● 54,55వ డివిజన్ ఆత్మీయ సమావేశం ● పశ్చిమ నియోజకవర్గంలో వైసిపికి షాక్ ● టిడిపిలో చేరిన కర్రిబాబు అండ్ శంకర్ ఫ్రెండ్ సర్కిల్

**విజయవాడ పశ్చిమ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ బిడ్డలంటూ ఆ సామాజిక వర్గాలకే జగన్ తీవ్ర అన్యాయం చేశాడు. చంద్రబాబు పాలనలో ఏనాడు బడుగు బలహీన వర్గాలపై దాడులు జరగలేదు. కేవలం తన స్వప్రయోజనాల కోసం దళిత,మైనార్టీ భవిష్యత్తును తాకట్టు పెట్టాడని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వించిపేట లో 54వ, 55వ డివిజన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ రెండు డివిజన్స్ కి చెందిన వైసిపి అభిమానులు కర్రిబాబు అండ్ శంకర్ ఫ్రెండ్ సర్కిల్ భారీ సంఖ్యలో కేశినేని శివనాథ్ సమక్షంలో టిడిపి చేరారు. వీరందరికీ శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి



ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల్లో మార్పు మొదలైంది. అందరూ రాష్ట్రంలో ఎన్డీయే గవర్నమెంట్ రావాలనుకుంటున్నారు. అందుకే టిడిపిలోకి చేరికల జోరు పెరిగిందన్నారు. తనకి విజయవాడ నగరంలోనే అతి ప్రాచీనమైన నైజంగేట్ దగ్గర ఘన స్వాగతం ఏర్పాటు చేసిన తిరుమల్లేష్ ను శివనాథ్ అభినందించారు. చంద్రబాబు నాయుడు మహిళ పక్షపాతి అని తెలిపారు. కార్పొరేషన్స్ నిర్వీర్యం చేశాడని, సబ్ ప్లాన్ నిధుల్ని పక్కదారి పట్టించాడని మండిపడ్డారు. పార్టీలోకి చేరిన యువకులు ఎన్డీయే అభ్యర్థులు గెలుపుకు కృషి చేయాలని సూచించారు. బిజెపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# ప్రత్యర్థుల గుండెలు బేజారు.. ఎన్డీయే కూటమి హుషారు..

● విజయోత్సవాన్ని తలపించిన వెనిగండ్ల రాము నామినేషన్ కార్యక్రమం









**గుడివాడ పట్టణ వీధుల్లో టిడిపి, జనసేన, బిజెపి జెండా రెపరెపలు.. పండుగ వాతావరణాన్ని తలపించిన నామినేషన్ కార్యక్రమం.. కదిలొచ్చిన మహిళ లోకం, నామినేషన్ ర్యాలీలో భారీ జనసందోహం. ఆకట్టుకున్న కోయ నృత్యాలు, కేరళ సాంప్రదాయ వాయిద్యాలు, మేళ తాళాలు, గరగర నృత్యాలు.. అత్యాధునిక ఎల్లో స్నో, పసుపు పేపర్ల యంత్రాల ప్రదర్శనతో పసుపు మయంగా మారిన గుడివాడ రోడ్లు..**

**గుడివాడ,ఏప్రిల్ 23 (వార్తాప్రభ) :** కనివిని ఎరగని రీతిలో టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము నామినేషన్ ర్యాలీ కార్యక్రమం జరిగింది. రాము నామినేషన్ ర్యాలీ విజయోత్సవాన్ని తలపించింది. ఇంటి వద్ద నిర్వహించిన సర్వ మత ప్రార్థనల్లో పాల్గొని, కుటుంబ సభ్యులతో కలిసి నామినేషన్ పత్రాలపై రాము సంతకాలు చేసారు. రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో మాతృమూర్తి శాంతమ్మ ఆశీస్సులు తీసుకొని.. కుటుంబ సభ్యులు మరియు ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి రాము బయలు దేరారు. విజయవాడ పార్లమెంట్ టిడిపి అభ్యర్థి కేశినేని చిన్ని, మరియు ఆత్మీయులు రామును ఆలింగనం చేసుకొని అభినందనలు తెలిపారు. పాదయాత్రగా రాము బైపాస్ రోడ్డులోని తన కార్యాలయానికి చేరుకున్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార వాహనంపై ఎక్కిన రాము ర్యాలీను ప్రారంభించారు. ఖాకీ వస్త్రాలు ధరించిన రాము ప్రచార వాహనంపై నుండి ప్రజలకు ప్రజలకు, పార్టీ శ్రేణులకు అభివాదాలు చేశారు. ఏలూరు రోడ్డు, నెహ్రూచౌక్, మార్కెట్ సెంటర్, వాసవి చౌక్, ఓల్డ్ మున్సిపల్ కార్యాలయ రోడ్డు మీదుగా గుడివాడ ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. నెహ్రూ చౌక్ సెంటర్లో క్రేన్ తో ఏర్పాటుచేసిన బాహుబలి గజమాలను రాముకు వేస్తూ టిడిపి నాయకులు అభినందనలు తెలియజేసారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల రాకతో.. విజయోత్సవాన్ని తలపించిన ఈ ర్యాలీ తెలుగుదేశం కార్యకర్తల్లోనే కాదు బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తల్లో ఎనలేని ఉత్సాహాన్ని, ప్రత్యర్థుల గుండెల్లో బేజారును కలిగించిందని చెప్పాలంటున్న కూటమి పార్టీల నాయకులు. ర్యాలీలో దారి పొడవున పలు ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, వివిధ వర్గాల ప్రజానీకం వివిధ రూపాల్లో రాముకు అభినందనలు తెలియజేశారు. ర్యాలీ ఆసాంతం ఉత్సాహంగా పాల్గొన్న రాము కుటుంబ సభ్యులు. ఎంపీ వల్లభనేని బాలసౌరి, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, మాజీ సీనియర్ కౌన్సిలర్ నెరుసు చింతయ్యలతో






ఎన్నికల రిటర్నరింగ్ అధికారి & ఆర్‌డిఓ పద్మావతికు వెనిగండ్ల రాము నామినేషన్ పత్రాలు అందజేసారు. రాము నామినేషన్ ర్యాలీలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్ర, గుడివాడ టౌన్, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, బిజెపి అధ్యక్షుడు యర్రపోతు అర్జున్, గుడివాడ నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా ప్రజానీకం పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188